



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం | 26 ఏప్రిల్ 2025 | పేజీలు 11


## జీతాలు కావాలంటే...
# వేట మొదలు పెట్టండి..?

- విద్య పేరుతో ప్రైవేటు యాజమాన్యాల వ్యాపారాలు..
- ఉపాధ్యాయులకు అడ్మిషన్ల పేరిట టార్గెట్
- జీతాలు కావాలంటే పిల్లల్ని చేర్పించాలి మరీ..
- తల్లిదండ్రుల ఇళ్ల వద్ద పీఆర్వోల హడావుడి
- రంగురంగు బ్రోచర్లు కార్పొరేట్ వసతులు అంటూ మాయాజాలాలు
- ఇంటి చుట్టూ ప్రదక్షిణలు.. ఆపై ఫోన్లు, బస్సులు మైకుల్లో ప్రచారాలు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు



**తిరుపతి బ్యూరో , మేజర్‌న్యూస్:** తిరుపతి ఉమ్మడి జిల్లాలో కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా సంవత్సరం పూర్తి కాక ముందే విద్యార్థుల తల్లిదండ్రులను వెంటాడుతున్నారు. ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మీ పిల్లల భవిష్యత్తు మారేనని రంగురంగు బ్రోచర్లతో అబద్ధపు వాగ్దానాలతో తల్లిదండ్రులను మోసం చేసే కార్పొరేట్ కేటుగాళ్లు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో ప్రధాన నగరాల నుంచి కూడా కార్పొరేట్ స్కూల్ పీఆర్వోలు జిల్లాపై రాబందుల్లా దిగిపోయారు. లక్షల్లో ఫీజులు ఉన్నాయని అయితే ముందుగా చేరితే ఫీజు రాయితీ ఉంటుందంటూ ఉదరగొడుతున్నారు. తల్లిదండ్రుల అడ్రస్సులు, ఫోన్ నెంబర్లు తీసుకొని పీఆర్వోలు ఉపాధ్యాయులు ప్రద క్షిణలు చేస్తున్నారు, తమ స్థాయికి తగ్గట్లు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాలయాల్లో చేర్చుకోవాలని

మిగతా 8లో

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు
### రూ.3లక్షలు జరిమానా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడిన స్మగ్లరుకు ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహా మూర్తి ఐదేళ్ల జైలు శిక్ష విధించడంతో పాటు, రూ.3లక్షలు జరిమానా విధించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బా రాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కోర్టులో పకడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి శిక్ష పడేవిదంగా ప్రణాళికలు రూపొందించారు.ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 142/2022 కేసులో తిరుపతి టీఎన్ పాళెం బీటు పరిధిలో పట్టుబడ్డ చిత్తూరు సంతపేటకు చెందిన సెల్వంకు న్యాయమూర్తి ఐదేళ్లు జైలు శిక్ష, రూ.3లక్షల జరిమానా విధించా రు. నిందితుడిని కోర్టు ఆదేశాల మేరకు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. దీనిపై ఎస్పీ గారు మాట్లాడుతూ శేషాచలం రిజర్వు ఫారెస్ట్ లోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరకడమే కాకుండా, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే వారికి హెచ్చరిక అని తెలియజేశారు.

## శ్రీవారి సేవలకు మరింత మెరుగైన శిక్షణ

శ్రీవారి సేవలో వివిధ రగాల నిపుణుల భాగస్వామ్యం

టీటీడీ ఈఓ శ్యామలరావు



5లో

## ప్రజల పోలీస్ సీఐ వెంకటేశులు
### అంకితభావానికి మారుపేరు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఖాకీ యూనిఫాం వేసుకుని విధులు నిర్వర్తించడం ఆషామాషీ కాదు. అదో ఛాలెంజ్ ఉద్యోగం. పోలీసుగా ప్రజల మన్ననలు పొందాలంటే అతికష్టం. అయితే అంకితభావంతో పని చేస్తూ ప్రజల పోలీసుగా పేరు సంపాదించకుంటున్నారు ఓ పోలీసు అధికారి. ఈ అధికారి ఇప్పటి వరకు 16 అవార్డులు, నాలుగు పర్యాయాలు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఇవే ఈయన అంకిత భావానికి నిదర్శనం. ఆయన ఎవరో మీకు ఇప్పటికే అర్థమై ఉంటుంది. ఆయనే మన శ్రీకాళహస్తి రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టరు వెంకటేశులు. అనతికాలంలోనే మంచి అధికారిగా పేరు సంపాదించుకుని శ్రీకాళహస్తి వాసుల మన్ననలు పొందుతున్నారు.

సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణానికి చెందిన గోవిందప్ప, నీల కోటమ్మ దంపతులకు జన్మించిన వెంకటేశులు విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో ఉండే వారు. పోలీసుగా ప్రజలకు సేవ చేయాలనే



కోరిక ఈయనకు బాల్యం నుంచే ఉండేది. ఇదే లక్ష్యంతోనే ముందుకు నడిచారు. వెంకటేశులు అనుకున్నట్లుగానే 2008లో సబ్ఇన్‌స్పెక్టరుగా ఎంపికయ్యారు. వెంకటేశులు మొదట ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్ఐ విధుల్లో చేరారు. ఈ జిల్లాలో శ్రీశైలం

మిగతా 2లో

## పదవ తరగతి విద్యార్థుల జీవితాలతో...
# విద్యాశాఖ, ఉపాధ్యాయులు చెలగాటం

- ప్రైవేటు విద్యార్థులు 100% పాస్
- ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు కేవలం 23% పాస్
- రాజకీయాలు, ఉపాధ్యాయుల లోటు, సరైన బోధన లేకపోవడంతో
- విద్యార్థిని విద్యార్థుల జీవితాలు అగమ్య గోచరం
- తలలు పట్టుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- నిద్ర అవస్థలు ఉన్నత విద్యాశాఖ అధికారులు



**పాకాల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బాలురు కంటే బాలికలే పైచేయిగా పాస్ అయ్యారు. అయితే జిల్లా డివిజన్ ఫలితాలను పక్కన పెడితే పాకాల మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు తలకిందులు అయింది. మండల పరిధిలో మొత్తం 47% పాస్ గాను మండలంలో ప్రవేట్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసిన ప్రతి ఒక్కరు 100% పాస్ కావడం అభినందనీయం. అయితే ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల పాస్ శాతం పక్కన పెడితే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు భవిష్యత్తు తలకిందులు కావడమే కాకుండా కేవలం 23% మాత్రమే విద్యార్థిని విద్యార్థులు పాస్‌కావడంతో మండల పరిధిలోని విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైంది. మరో పక్క విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును ఏ విధంగా మార్చాలో అర్థం కాక తలల పట్టుకుంటున్నారు. పాకాల మండల పరిధిలో కేవలం మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు తూతూ మంత్రంగా పనిచేస్తున్నారే తప్ప విద్యార్థుల భవిష్యత్తును

మిగతా 2లో

## జీవో నెంబర్ 35 ను సవరించాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్తుకార్యాలయంలోని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పరిపాలన అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు, ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 35ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ జీవో నెంబర్ 35 వలన కలిగే నష్టాలు అనేకంగా ఉన్నాయని, ఎంతోమంది ఉద్యోగస్తులుకు అన్యాయం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసులు బాధ ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ఓ పి ఆర్ డి లకు 60%, ఏవోలకు 30% ఉన్న కారణంగా అన్యాయం జరుగుతుందని వెంటనే జీవో నెంబర్ 35 ను సవరించి పంచాయతీ రాజులు పనిచేస్తున్న మినిస్ట్రీయల్ స్టాప్ కు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల పరిషత్తు సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వేట విరామసమయంలో జాలర్లకు ఉపశమనం

**వాకాడు, మేజర్ న్యూస్:** ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు (61) రోజుల సముద్ర చేపల వేట నిషేధ కాలం సముద్ర మత్స్య వనరులను సంరక్షించడానికి రక్షించడానికి అమలు చేయబడిందని వాకాడు మండల తెలుగు దేశం పార్టీ కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి (ఇది చాలా ప్రసిద్ధ సముద్ర రొయ్యలు/చేప జాతులకు సంతానోత్పత్తి సమయం కాబట్టి). నిషేధ కాలంలో సముద్రానికి వెళ్లే మత్స్యకారుల జీవనోపాధి నష్టాన్ని భర్తీ చేయడానికి, ఉపశమనం చెల్లిస్తోందన్నారు. 2013 సంవత్సరం వరకు కిలోల బియ్యం ఉపశమనంగా పంపిణీ చేయబడిందన్నారు. 2014, 2015లో, బియ్యం యొక్క రూ.2000 నగదు బదిలీ చేయబడిందన్నారు. 2016-2018 నుండి, సహాయం 4000కు పెరిగిందన్నారు. 2019 నుండి, ప్రభుత్వం చేపల వేట నిషేధ కాల ఉపశమనాన్ని కుటుంబానికి రూ.4000 నుండి రూ.10,000కు పెంచిందన్నారు. సముద్ర ఫిషింగ్ ద్వారా కుటుంబానికి తక్కువ ఆదాయంగా వారి సహకారాన్ని పరిగణనలోకి తీసుకుని సముద్ర ఫిషింగ్ నిషేధం నుండి మినహాయింపు పొందిన మోటారు లేని పడవల యజమానులు మరియు సిబ్బందికి పొడిగించిన నిషేధ ఉపశమనం. అర్హత ఉన్న అన్ని కుటుంబాలకు సంతృప్త పద్ధతిలో ఉపశమనం విస్తరించబడుతుందని మసూద్ రెడ్డి తెలిపారు.అన్ని ఫిర్యాదులను పరిష్కరించడానికి ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం ఏర్పాటు చేయబడిందని చెప్పారు. సంబంధిత కార్పొరేషన్ల బడ్జెట్ నుండి ఉపశమనం చెల్లిస్తోందన్నారు.



## వైభవంగా వినుత కోటా జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా జన్మదినం వేడుకలు జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బారీ కటౌట్లు ఫ్లెక్సీలతో వినుత కోటాకి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం శ్రీకాళహస్తి పట్టణం వినుత కోటా నివాస గృహం నుండి ర్యాలీగా సరస్వతి ఆడిటోరియంకి చేరుకున్నారు. రామసేతు వంతెన వద్ద శ్రీకాళహస్తి మండల, పట్టణ నాయకులు కావలి శివకుమార్, తోట గణేష్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, సురేష్. ఇతరులు క్రెన్ ద్వారా గజమాలతో స్వాగతం పలికి కేక్ కటింగ్ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్ర శేఖర్, నాయకులు పేట చిరంజీవి, మండల నాయకులు వినూత్నంగా వినుత కోటా ఫేస్ మాస్క్‌తో పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికి కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినుత కోటా అన్నదానం నిర్వహించారు. రేణిగుంట మండలం ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో మండల అధ్యక్షుడు చిన్న తోటి నాగరాజు, పట్టణ అధ్యక్షులు భాగ్య లక్ష్మి , మండల నాయకుల ఆధ్వర్యంలో బారీ కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 11 గం. నుండి సాయంత్రం 4 గం. వరకు పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో పెద్ద ఎత్తున శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు విచ్చేసి వినుత గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా, తిరుపతి జిల్లా నుండి వివిధ నియోజకవర్గాలు ఇంఛార్జిలు, రాష్ట్ర, జిల్లా, నాయకులు విచ్చేసి వినుత కోటాకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## నాయీ బ్రాహ్మణులకు చంద్రబాబు భరోసా

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శతాబ్దాల చరిత్ర కలిగిన క్షవర వృత్తిని ఆధారంగా చేసుకొని బ్రతుకు జీవనం సాగిస్తున్న నాయీ బ్రాహ్మణులకు చంద్రబాబు భరోసా కల్పిస్తున్నారని తెలుగు దేశం పార్టీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను అన్నిటినీ చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నెరవేరుస్తున్నదని,అందులో భాగంగానే దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.20 వేల నుండి రూ.25 వేలకు పెంచుతూ నిన్నటి రోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. అటు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతూ, ఇటు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సంబంధించిన అనేక పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ నాయీ బ్రాహ్మణ కుటుంబాలకు అండగా నిలబడుతున్నందుకు తామంతా ఆజన్మాంతం ఋణపడి ఉంటామని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు డి.కృష్ణమూర్తి,గంగనపల్లి రమేష్ బాబు,ఆవులపాటి యుగంధర్, వెంకటస్వామి పాల్గొన్నారు.



## ప్రజల పోలీస్ సీఐ వెంకటేశులు

(మొదటిపేజీ తరువాయి)

రెండవ పోలీసు స్టేషన్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో ఎస్ఐ హోదాలో పని చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భాకరాపేటలో కూడా ఈయన ఎస్ఐగా పని చేశారు. వెంకటేశులు ఎక్కడ పని చేసినా అక్కడి ప్రజల మన్ననలు పొందుతుంటారు. తమ ఉన్నతాధికారుల ఆదేశాలు అమలు చేస్తూ... వారి వద్ద కూడా శెభాష్ అనిపించుకోవడం ఈయన ప్రత్యేకత. వెంకటేశులుకు సీఐగా పదోన్నతి వచ్చిన తరువాత మొదట స్పెషల్ బ్రాంచ్ లో కడపలో చేరారు. ఆ తరువాత అన్నమయ్య జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ సీఐగా పని చేశారు. అక్కడ నుంచి వెంకటేశులును తిరుపతి సీసీఎస్ గా బదిలీ చేశారు. ఇక్కడ ఈయన ఎన్నికల విభాగంలో విధులు నిర్వర్తించి శెభాష్ అనిపించుకున్నారు. ఆ తరువాత వెంకటేశులును శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐగా నియమించారు. ఇక్కడ బాధ్యతలు తీసుకున్న తరువాత వెంకటేశులు ఎన్నో కీలకమైన కేసులు ఛేదించారు. యువతను పెడదోవ పట్టిస్తున్న గంజాయి అక్రమ రవాణా అరికట్టడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మత్తుకు బానిస కావొద్దంటూ పలు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. యువతను మంచి మార్గంలో నడిపించడానికి ఈయన నిత్యం కృషి చేస్తూనే ఉన్నారు. జాతీయ రహదారుల్లో ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వాహన చోదకుల అభిమానం చూరగొంటున్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. వెంకటేశులు సీఐగా బాధ్యతలు తీసుకున్న తరువాత శ్రీకాళహస్తి రెండవ పట్టణ పరిధిలో చాలా వరకు చోరీలు తగ్గుముఖం పట్టాయి. ఇందుకు ఈయన పర్యవేక్షణే కారణం. తన సిబ్బందితో స్నేహంగా మెలుగుతూ... వారు కూడా అంకితభావంతో విధులు నిర్వర్తించే విధంగా ప్రోత్సహించడం ఈయన ప్రత్యేకత. అందుకు పోలీసులు ఈయన్ను చాలా గౌరవిస్తుంటారు. ఏదైనా నేరం జరిగినపుడు... అందుకు కారణమైన వారిని పట్టుకోవడం వెంకటేశులు ఛాలెంజ్ గా తీసుకుంటారు. అతి తక్కువ కాలంలోనే నేరస్థులను న్యాయస్థానం ముందు నిలబెడుతుంటారు. అందుకే సీఐ వెంకటేశులు అంటే ఉన్నతాధికారులకు కూడా ప్రత్యేక అభిమానం. ఈయన సీఐగా వచ్చిన తరువాత శ్రీకాళహస్తి రెండవ పట్టణ పరిధిలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. ఈ ప్రాంతంలో నేరాలను అదుపులోకి తీసుకురావడంలో వెంకటేశులు సఫలీకృతులయ్యారు. శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతర, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వంటి సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ఈయన తనవంతు పాత్ర పోషించి శెభాష్ అనిపించుకున్నారు. పిర్యాదు దారులు స్టేషన్‌కు వస్తే వారిని ఎంతో గౌరవించి.. వారి సమస్యను ఎంతో శ్రద్ధగా వింటారు. వారి సమస్య పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తారు. ఈయన ప్రజాసేవా కార్యక్రమాలు కూడా చేస్తుంటారు. వెంకటేశులు ఎక్కడ పని చేసినా... నిజాయితీ, నిష్కల్మషం, అంకితభావంతో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇలాంటి అధికారి మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అందరం ఆకాంక్షిద్దాం.

## టెన్త్ విద్యార్థుల జీవితాలతో... విద్యాశాఖ, ఉపాధ్యాయులు చెలగాటం

(మొదటిపేజీ తరువాయి)

గురించి వారి తల్లిదండ్రులు పడే ఆవేదన గురించి వారికి తెలియ రావడం లేదు. మొత్తం మీద మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు ఎక్కువగా రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థినీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండల పరిధిలోని మేధావి వర్గం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తున్న ఆరోపణలు. 2025 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలో 355 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలు రాయిగా కేవలం 166 మంది విద్యార్థులు విద్యార్థులు పాస్ కావడం దయనీయం. కేవలం 23 శాతం విద్యార్థిని విద్యార్థులు పాస్ కావడం వెనుక పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు సరైన బోధన వసతులు కల్పించలేని దయనీయ పరిస్థితి మండల పరిధిలో చోటు చేసుకుంది. సమయానికి పాఠశాలలకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాకపోవడం మండల విద్యాశాఖ అధికారులు, క్రింది స్థాయి సిబ్బందిపై ఉన్నత విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఆకస్మిక తనిఖీలు లేకపోవడంతో మండల పరిధిలో పనిచేస్తున్న విద్యాశాఖ అధికారులు కిందిస్థాయి సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఇస్తాను సారంగా ప్రవర్తిస్తూ విద్యార్థిని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. అంతేకాకుండా పాటస్ పాఠశాలకు పక్కనే ఎంపీడీవో కార్యాలయాలు తహసిల్దార్ కార్యాలయాలు ఉండడంతో ఇటు మండల విద్యాశాఖ అధికారులు క్రింది స్థాయి సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాజకీయాలకు ఎక్కువ టైం కేటాయిస్తూ పిల్లలకు చదువులు చెప్పడంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. 23% పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలో రావడం పట్ల ఇటు విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్ ఎటువైపు వెళుతుందో అర్థం కాని దయనీయ పరిస్థితి ఏర్పడిందని చెప్పక తప్పదు. మొత్తం మీద మండల విద్యాశాఖ అధికారులపై క్రింద స్థాయి సిబ్బందిపై ఉన్నతాధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి, మొత్తం మీద జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ పూర్తిగా కరువైందని దీంతో పాకాల మండల పరిధిలోని విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పూర్తిగా విద్యార్థిని విద్యార్థులకు చదువులు చెప్పడంలో నిర్లక్ష్యం వహిస్తూ నిద్రవస్తులు ఉన్నారని, వీరిపై ఉన్నత విద్యాశాఖ అధికారులు కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాల చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థుల విద్యార్థుల్లో ధైర్యాన్ని మరింత పెంచి ఉత్తీర్ణత శాతం పెంచి విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ఆశలకు వారి లక్ష్యాలకు బంగారు బాట వేస్తారని మనమందరం ఆశిద్దాం. అంతేకాకుండా మండల విద్యాశాఖ అధికారుల సిబ్బంది కొరతను అలాగే పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయు ఉపాధ్యాయులను సిబ్బందిని భర్తీ చేస్తారని మన మందరం ఆశిద్దాం. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూటమి జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి స్పందిస్తారని వేచి చూద్దాం.

## మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక దృష్టి

**దాదాపు 890 అభివృద్ధి పనులకు 85 కోట్ల 21 లక్షల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు**

**గత వైసిపి పాలనలో బినామీ ఇంటి పట్టాలపై ఎమ్మెల్యే నాని ఆగ్రహం**

**పాకాల మేజర్‌న్యూస్:** పాకాల మండల అభివృద్ధిపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక దృష్టి పెట్టారు. దీనిలో భాగంగా శుక్రవారం పాకాల మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం జరిగింది. మండల సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. ఎమ్మెల్యే పులివర్తి నానికి ఎంపీడీవో, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమినేతలు ప్రధానంగా టిడిపి నేతలు కార్యకర్తలు మహిళలు యువత పెద్ద సంఖ్యల హాజరై ఎమ్మెల్యే పులివర్తి నానికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పాకాల మండలంలోని సమస్యలను అధికారులను, ప్రజాప్రతినిధులను, పంచాయతీ సెక్రటరీలను ఎమ్మెల్యే నాని అడిగి తెలుసుకున్నారు. పాకాల మండలంలోని పలు పంచాయతీలలోని త్రాగునీటి సమస్య, విద్యుత్ సమస్య, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజ్, వాటర్ ట్యాంక్ ఇతర సమస్యలను త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఆయన ఆదేశాలు జారీ చేస్తారు. పాకాల మండలంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పాకాల మండలంలో సుమారు 890 అభివృద్ధి పనులకు 85 కోట్ల 21 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు ప్రజాప్రతినిధులకు ఆయన తెలియజేశారు. పాకాల మండలంలోని ప్రజలందరికీ వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులను, సెక్రటరీలకు చెప్పారు.గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు, మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలని అధికారులకు సలహాలు సూచనలు అందజేశారు. గత పాలనలో ఇంటి పట్టాలు మంజూరులో పంచాయతీ స్థాయిలో కొంత మంది బినామీ పేర్లతో నమోదు చేసుకున్నట్లు ఆయన దృష్టికి వచ్చినట్లు తెలియజేశారు. అలాంటి వాటిని రద్దు చేయాలని సంబంధిత అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మలేరియా అంతం ప్రజా చైతన్యంతోనే సాధ్యం

**బీజేపీ ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మలేరియా అంతం– ప్రజా చైతన్యంతోనే సాధ్యమని చిత్తూరు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా నగరంలోని 28వ డివిజన్‌కు చెందిన రాజీవ్ గాంధీ రోడ్డు ప్రధాన డ్రైనేజ్ కాలువల్లో దోమల వ్యాప్తి నియంత్రణ కోసం, ప్రజారోగ్య అధికారి మురళి, శానిటరీ ఇన్స్పెక్టర్ హేమచంద్ర, సిబ్బందితో 28 వ డివిజన్ ఇన్చార్జి, బీజేపీ జిల్లాప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసు వారితో పాటు ఆయిల్ బాల్స్ వేశారు. ఆయన మాట్లాడుతూ పరిసరాల అపరిశుభ్రత కారణంగా దోమలు వ్యాప్తి చెందుతాయని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు ఇంటిలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు.



## విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తా పడిన కారు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గూడూరుపల్లి సమీపంలో గల మల్లికార్జున రైస్ మిల్ మలుపు వద్ద శుక్రవారం కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తా పడింది కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారుఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



## జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జ్వరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హేమశ్రీ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం ను పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ హేమశ్రీ మాట్లాడుతూ చలితో కూడిన జ్వరం వస్తే అది మలేరియా కావచ్చునని, చిన్న దోమల వల్ల పెద్ద ప్రమాదాలు ఏర్పడే ప్రమాదం ఉండవచ్చునన్నారు. పరిసరాల శుభ్రత ఆరోగ్యానికి భద్రత లాంటి నినాదాలు చేశారు. జ్వరాలు పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. దోమ కాటు వలన కలిగే అనార్థాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## మేడేను జయప్రదం చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** కార్మికవర్గ అంతర్జాతీయ దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మేడే సన్నాహక సమావేశం నిర్వహించారు. 139వ మేడేను సీపీఐ, ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్‌లు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యతను పెంపొందించేందుకు, కార్మిక హక్కులను కాపాడుకునేందుకు, సమసమాజాన్ని స్థాపించుకునేందుకు ప్రతిన పూనిన రోజే మేడే అన్నారు. ప్రజా సంఘాలు, పార్టీ అనుబంధ సంఘాలు , కార్మిక సంఘాలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబేటి చంద్రయ్య, నారాయణ సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , చాన్ బాషా , ఖాదర్ బాషా పాల్గొన్నారు.



## భూమి వివాదంలో మహిళపై దాడి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బీంగానపల్లి పంచాయతీ ఉలువలదిని గ్రామంలో గురువారం రాత్రిభూమి వివాదంలో మహిళపై దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని హరి భార్య సావిత్రమ్మపై దాయదులు గురువారం రాత్రి దాడికి పాల్పడ్డారని తెలిపారు స్థానికులు పోలీసులకు తెలపడంతో సమాచారం అందుకున్న సిఐ సుబ్బారాయుడు ఎస్ఐ వెంకటరమణ తమ సిబ్బందితో కలిసిసంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన సావిత్రమను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్థలాల ఆక్రమణపై ఎస్పీకి ఫిర్యాదు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం తమకు కేటాయించిన స్థలాలను కొందరు ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నారని జిల్లా ఎస్పికి మాతమ్మలు ఫిర్యాదు చేశారు. శుక్రవారం జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేయడంతో పరిశీలించి చర్యలుత తీసుకోవాలని గూడూరు రూరల్ పోలీసులకు ఆదేశాలివ్వడంతో రూరల్ పోలీసులకు వినవతి పత్రం అందచేశారు. మాతమ్మల ఫిర్యాదుపై విచారించి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నలుగురు అరెస్టు

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పోలీస్ స్టేషన్ పరిధిలో తమిళనాడుకి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నలుగురి అరెస్ట్, మూడు టిప్పర్, ఒక జేసీబీ, సుమారు 50 యూనిట్‌ల ఇసుక స్వాధీనం. ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమ రవాణాపైన ప్రత్యేక నిఘా వేసినట్లు డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్, ఇన్స్పెక్టర్ యన్.విక్రమ్, తెలిపారు. నగరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని దామరపాకం రెవెన్యూ పరిధిలో రాయబడిన రహస్య సమాచారం మేరకు, రెవెన్యూ అధికారులతో పాటు వేకువ జామున రైడ్ చేశామన్నారు. కుశస్థలినది నుండి ట్రాక్టర్‌ల ద్వారా ఇసుకని దొంగతనంగా డంప్ చేసి, జెసిబి ద్వారా టిప్పర్‌లకు లోడ్ చేస్తుండగా, మూడు టిప్పర్‌లు, ఒక జెసిబి, సుమారు 50యూనిట్‌ల ఇసుక డంప్‌ని స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. నగరికి చెందిన బిలాల్, షేక్, ఉస్మాన్‌లు, విజయపురం మండలం తిరుమల నాయుడు కండ్రిగకి చెందిన ఉమాపతి వారి అనుచరులు ఒక గ్రూప్‌గా ఏర్పడి తమిళనాడుకి చెందిన కొంత మంది ఇసుక అక్రమ రవాణా చేసే వారితో చేతులు కలిపి, విజయపురం మరియు నగరి మండలంలో కుశస్థలినదిలో ట్రాక్టర్‌ల ద్వారా డంప్ చేసి, తమిళనాడుకి టిప్పర్‌లలో రవాణా చేస్తున్నట్లు గుర్తించడమైనది. ఈ కేసులో ప్రధాన ముద్దాయిల ఆచూకీ కోసం ప్రత్యేక టీంలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎవరైనా ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమంగా తరలిస్తే నగరి డీఎస్పీ:8333992296, నగరి ఇన్స్పెక్టర్ : 9440796723కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడును. అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరాలు: యస్. ఉస్మాన్, వయస్సు: 23 సం. తండ్రి: మస్తాన్, కాకవేడు గ్రామము, నగరి మండలము. ఆర్. శరవణ, వయస్సు: 47 సం. తండ్రి లేట్ రామా రెడ్డి, శ్రీనివాసపురం, తిరుత్తణి తాలూకా, యం. గోపి, వయస్సు: 40 సం. తండ్రి: పి. మోహన్, మురుకంబట్టు గ్రామము, తిరుత్తణి తాలూకా, మధు, తండ్రి: రెడ్డెప్ప, కె. వి.రామాపురం, విజయపురం మండలం.




## వితంతు పింఛన్లకు దరఖాస్తులు చేసుకోండి

**వాకాడు, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతువులకు స్పౌజ్ పెన్షన్ అందించే నూతన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 1-12-2023 సంవత్సరం నుండి 31-10-2024 సంవత్సరం ఆ తేదీలలో కుటుంబంలో యజమాని మరణిస్తే భార్యకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతు పింఛన్ కొరకు అర్హులవుతారన్నారు. మండలంలోని ఆయా సచివాలయంలోని వెల్ఫేర్ లాగిన్ ద్వారా వితంతు పింఛన్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వెరిఫికేషన్ చేసి సంబంధిత ఉన్నతాధికారులకి మంజూరు కొరకు పంపిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వెంటనే వితంతు పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.



## ట్రైనీ ఐపీఎస్ హేమంత్‌కు ఘన సన్మానం

**హేమంత్‌కు ఘనంగా వీడ్కోలు పలికిన ఆర్సీపురం పోలీసులు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండల పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వర్తించిన ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ కు శుక్రవారం ఆర్‌సి.పురం మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ శిక్షణ నిమిత్తం ఆర్ సి పురంలో రెండు నెలలపాటు సిబ్బంది కోఆర్డినేషన్తో సమర్థవంతంగా విధులు నిర్వహించారు. మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణే లక్ష్యంగా పని చేయడంతో పలువురు ఆయన సేవలను ప్రశంసించారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో శిక్షణ పూర్తి చేసుకుని విధులు నుండి రిలీవ్ అవుతున్న సందర్భంగా పోలీస్ సిబ్బంది వందన సమర్పణ చేశారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. చివరగా దృశ్యాలువతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీంద్రనాథ్, ఏఎస్ఐ శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మదన్మోహన్, త్యాగరాజు, సురేష్, యోబు, మహేష్, వెంకటేష్, దివ్య, సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ సురేష్, ఆకా గుర్రప్ప, తంజావూరు నాగూర్ శెట్టి, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ 13వ ఎడిషన్ ఘన ముగింపు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో ఉత్సాహభరిత క్రికెట్ పోటీలు శుక్రవారం నాడు ముగిసింది. ఈ పోటీలలో తరుణ్'స్ లెజెండ్స్ జట్టు, పురుషోత్తమ్'స్ పాంథర్స్‌పై అద్భుత విజయం సాధించి 13వ ఎడిషన్ డీపిఎల్ ట్రోఫీని గెలుచుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలను చూసేందుకు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై, ఆటగాళ్లలో ఉత్సాహాన్ని పెంచినట్టు తెలిపారు. ఈ పోటీలలో బెస్ట్ బ్యాట్స్‌మన్ ఆఫ్ ది టోర్నమెంట్ డా.కల్యాణ్, బెస్ట్ బౌలర్ ఆఫ్‌ది టోర్నమెంట్ డా.సాయికుమార్, బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది టోర్నమెంట్ డా.సాయి తరుణ్‌లు సొంతం చేసుకున్నట్టు తెలిపారు. ముగింపు సభలో పాల్గొన్న డీన్, ప్రిన్సిపాల్ డా. హెచ్. ఆర్. కృష్ణ రావు విజేతలకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడా కార్య కలాపాలు విద్యార్థులలో ఐక్యతను, ఆరోగ్యవంతమైన పోటీభావాన్ని, మానసిక శ్రేష్ఠతను పెంపొందిస్తాయి అని చెప్పారు. డా. శశి భూషణ్, డా. కల్యాణ్, డా. భరత్, డా.సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీలు కళాశాలలో క్రీడా సంస్కృతికి ఒక కొత్త మైలురాయిగా నిలిచిందన్నారు.



# బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నెలవల

**తడ, మేజర్ న్యూస్:** తడ మండలం వాటంబేడు గ్రామపంచాయతీ నందు పంచ పాండవ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఘణం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యాతిదిగా సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రమణ్యం, వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ శ్రీమతి నెలవల విజయశ్రీ అనంతరం స్వామి వారికి పూజలు చేసి, బెలూన్ ఎగర వేయడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈగ్రామంలో నేను మొట్టమెదట ప్రచారం కొసం వచ్చినప్పుడు మానాన ఆబిమానంతొ ఇక్కడ ప్రజలు ఎంతో ప్రెమతొ ఆహ్వానం పలికి ప్రచారం కొనసాగించారు. నేను ప్రజలకు ఆ రొజే చెప్పాను. మీకు ఏ సమస్య వచ్చిన నేను మీ కష్టం నాకష్టం బావించి సమస్య పరిష్కారం చేడానికి ముందుగా నేను ఉంటానని అదేవిధంగా ఇప్పుడు సూళ్లూరుపేట నియోజకవర్గం లొ ప్రతి సమస్య వెంకనే పరిష్కారం చేస్తున్నాము. ఇప్పుడు బుధవారం జరిగే గ్రీవెన్స్ డె ను శుక్రవారం గా మార్చుకున్నాము ఇప్పుడు ఏసమస్యనైనా తీసుకొని రండీ వెంటనే పరిష్కారం చేస్తాం అని అన్నారు. ఈగ్రామంలో ప్రచారంలో పొల్గనప్పుడు పంచ పాండవ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు జరిపించాలని కొరారు. ఈరొజు చెప్పనమాట ప్రకారమే మన కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామంలో తెలియజేశారు. ఈ బ్రహోత్సవాలు సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలు కొరికలు తీర్చి పచ్చిని పైరు మంచి దిగుబడి వచ్చి రైతులు సంక్షేమం గా ఉండాలని ఆదెవునికొరుకున్నారు. పై కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జివర్యులు మరియు మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం, బొమ్మన పళని, ఆకుతోట రమేష్, బొమ్మన శ్రీధర్, కొక్కు శంకరయ్య, మాధవ నాయుడు, బొమ్మన ఏకాంబరం, సుధాకర్,చంద్రయ్య, దేశప్పన్, పరుమన్, నాగయ్య, కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : నగర మేయర్ ఆముద

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని మేయర్ ఎస్ అముద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం "ప్రజాదర్బార్‌లో" శుక్రవారం నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ" కార్యక్రమంలో మేయర్, కమిషనర్ పి నరసింహ ప్రసాద్‌లు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాలు, వీధి దీపాలు వంటి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 40 వినతులు, ఫిర్యాదులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి, పరిష్కరించి నివేదికలను సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, గుడిపాల తహశీల్దార్ జయంతి, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మే 15 నుండి గంగమ్మ జాతర



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరులో ప్రతి ఏటా అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ తిరుపతి గంగమ్మ జాతర ఈ ఏడాది మే 15న నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీధర్ పేర్కొన్నారు. ఆ మేరకు జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులతో పాటు, పట్టణ ప్రముఖులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీధర్ విలేకరులకు జాతర విశేషాలను తెలియజేశారు. ఈనెల 30న గంగమ్మ చాటింపు, వచ్చే నెల 14న అమ్మవారి శిరస్సు మెరవణి, 15న అమ్మవారి విశ్వరూప దర్శనం, 16న అమ్మవారి జలధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతరకు నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి బాలాజీ, నాయకులు బ్రహ్మయ్య,కుట్టీ, గిరి, అములు, మురళీకృష్ణ, సుబ్బు, అరుణ్, హరీష్, జగా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కు చెందిన అపర్ణ ఎంటర్ ప్రైజస్ లిమిటెడ్ (వెటిరో టైల్స్) సంస్థ శుక్రవారం శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించింది. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు ఆ సంస్థ ప్రతినిధి బి.రమేష్ విరాళం డీడీని అందజేశారు.

## పరిసరాల పరిశుభ్రత-ప్రజారోగ్యానికి తొలిమెట్టు

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి జెండా ఊపి ర్యాలీ ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుంది. మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఈ దోమల లార్వా వృద్ధి చెందుతుంది. మలేరియా జ్వరానికి మూలం 'ప్లాస్మోడియం' అనే పరాన్నజీవి. ఇది దోమలతో ముఖ్యంగా ఆడ అనాఫిలస్ దోమల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తిస్తుంది. దోమలు తమ గుడ్లను రక్తంలో వృద్ధి చేసుకోవటానికి మనుషులను కుడుతుంటాయి. అప్పటికే మలేరియాతో బాధపడుతున్న వ్యక్తిని దోమ కుడితే దానికీ పరాన్న జీవి సోకుతుంది. ఆ దోమ మరొ కరిని కుట్టినప్పుడు లాలాజలం ద్వారా వ్యక్తి రక్తంలోకి పరాన్నజీవి ప్రవేశిస్తుంది. ఇది కాలేయంలోకి చేరుకొని పరిపక్వమై, వృద్ధిచెందుతుంది. కాలేయ కణాలను ఇన్‌ఫెక్షన్‌కు గురిచేస్తుంది. ఆ కణాలు విచ్చిన్నం కావటం వల్ల పరాన్న జీవులు రక్తంలోకి, తర్వాత ఎర్ర కణాలకు చేరుకుని ఇన్ఫెక్షన్‌ను కలుగ చేస్తాయి. మలేరియా కారక పరాన్న జీవిలో ఫాల్సిఫారమ్, వైవాక్స్, ఒవేల్, మలేరియా అనే ముఖ్య రకాలున్నాయి. రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు ఏడాది పొడవునా దోమల నియంత్రణ చర్యలు తీసుకుంటున్నాం. గతంతో పోలిస్తే మలేరియా కేసులు ఏటేటా తగ్గుముఖం పడుతుం డటం ఎంతో స్వాగతించాల్సిన విషయం. దోమలు కుట్టకుండా చూసు కోవటం-దోమ తెరలు వాడటం, ఇంటి పరిసరాల్లో దోమల నియం త్రణ మందులు వాడటం - కొబ్బరి చిప్పలు, పాతటైర్లు వంటివి లేకుండా చూసుకోవాలి.-కూలర్లలో నీరు లేకుండా చూసుకోవాలి. మలేరియా లక్షణాలైన చలి, వణుకుతో కూడిన జ్వరం-తలనొప్పి, ఒంటినొప్పులుపరీక్షలు ర్యాపిడ్ డయాగ్నొస్టిక్ టెస్ట్ (ఆర్‌డిటి) ప్యారా సైట్ ఎఫ్, వి ద్వారా ఫాల్సిఫారమ్, వైవాక్స్ రకం మలేరియాను నిర్ధారించొచ్చు. రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో జాతీయ కీటక జనిత వ్యాధి నిరోధక కార్యక్రమం (ఎన్‌విబిడిసిపి)లో భాగంగా మలేరియా, డెం గ్యూ, చికున్‌గున్యా, జపనీస్ ఎన్సెఫలైటిస్, ఫైలేరియాకు సంబంధిం చిన కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం, ఎన్‌హెచ్‌ఎం సహకారంతో నిర్వహిస్తోంది. మలేరియా, ఇతర వ్యాధికారక దోమలతో కలిగే వ్యాధులకు ప్రాథమిక నిర్ధారణ, పూర్తి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. సమగ్ర దోమ నియంత్రణ చర్యలు (ఎల్‌ఎల్‌ఐఎన్‌ఎస్)లో భాగంగా పురుగుమందుల స్ప్రే (ఐఆర్‌ఎస్)లను ప్రతిరోజూ విద్యా శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్, మున్సిపల్‌శాఖల సమన్వయం తో సంయుక్తంగా నిర్వహిస్తున్నాం. 2025 లో జనవరి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదు.ప్రత్యేక కార్యక్ర మాలు వెక్టర్ కంట్రోల్ అండ్ హైజీన్ యాప్ ప్రవేశపెట్టి వ్యాధి కారక, దోమల నియంత్రణ చర్యలపై డిజిటల్ ప్లాట్‌ఫాంలో అవగాహనా కార్య క్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అమలు చేస్తున్నాం. జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఒలు సమీక్షా సమావేశాలు నిర్వహించి వ్యా ధుల నియంత్రణపై చర్యలు తీసుకుంటున్నారు.గ్రామస్థాయిలో అవగా హన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు స్వచ్ఛత, వ్యక్తిగత రక్షణ చర్య లుపై అవగాహన కల్పిస్తున్నాం. 2027 నాటికి జిల్లాల్లో మలేరియాను పూర్తిగా నిర్మూలించటమే లక్ష్యంగా కృషి జరుగుతోంది. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి మెడికల్ కాలేజీ సర్కిల్ వరకు స్లోగన్స్, బ్యానర్స్‌తో వెళ్లి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిపిఎమ్ఓ డాక్టర్ శ్రీనివాసరావ్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, కిరణ్ కుమార్ డిప్యూటి డెమో, బాబు నెహ్రూ రెడ్డి హెచ్ ఇఓ,పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు,సబ్ యూనిట్ అధికారులు,పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మవిభూషణ్ కస్తూరి రంగన్‌కు యస్వీయూ అశ్రునివాళి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం "పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ "కు అశ్రు నివాళులు అర్పించింది.సుప్రసిద్ధ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్, భారతదేశ అంతరిక్ష విభాగ శాస్త్రవేత్త, నూతన విద్యా విధానాల రూపశిల్పి,పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. డాక్టర్ కస్తూరిరంగన్ ఈరోజు ఉదయం బెంగళూరులో 84 సంవత్సరాల వయసులో పరమపదించారు. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు డాక్టర్ కస్తూరిరంగన్‌తో దీర్ఘకాల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ,అంతరిక్ష విజ్ఞాన శాస్త్రం,జాతీయ విద్యా అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టర్ ఆఫ్ సైన్స్ (డి.ఎస్.సి) గౌరవ డిగ్రీని ప్రదానం చేసిందని పేర్కొన్నారు. అలాగే విశ్వవిద్యాలయంతో వారికి మరింత దృఢమైన అనుబంధాలు వున్నాయని,జూన్ 2022లో యస్వీయూలో జరిగిన స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా వారు హాజరయ్యారని గుర్తుచేసుకున్నారు.ఆ సమయంలో ఆయన జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపి) 2020ని రూపొందించే కమిటీ ఛైర్మన్‌గా పనిచేస్తున్నా, యస్వీయూను సందర్శించి గొప్ప సందేశాన్ని అందించారని తెలిపారు. "దేశం అత్యంత గౌరవనీయమైన, శాస్త్రీయ ఆలోచనా పరులైన మేధావుల్లో ఒకరిని కోల్పోయింది. డాక్టర్ కస్తూరిరంగన్ అంతరిక్ష శాస్త్ర రంగంలో ఒక దిగ్గజం మాత్రమే కాదు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి శ్రేయోభిలాషి కూడా..ఆయన మరణం శాస్త్రీయ మరియు విద్యా వర్గాలకు తీరని లోటు అని తన సంతాప సందేశంలో ఉపకులపతి పేర్కొన్నారు. 1994 నుండి 2003 వరకు ఇస్రోలో డాక్టర్ కస్తూరిరంగన్ పదవీకాలం భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో పరివర్తన యుగానికి నాంది పలికింది. ఉపగ్రహ సాంకేతికత,లాంచ్ వెహికల్ అభివృద్ధి, వ్యూహాత్మక అంతరిక్ష కార్యకలాపాలలో గణనీయమైన పురోగతి సాధించింది.వారు ప్రణాళికా సంఘం సభ్యుడిగా,పార్లమెంటు సభ్యుడు (రాజ్యసభ) గా,ప్రతిష్టాత్మక సంస్థల ఛాన్సలర్‌గా నిర్వహించిన పాత్రలు జాతీయ పురోగతికి సోపానాలైనాయి.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారి కుటుంబానికి హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేసింది.




## నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన కోసమే మెగా జాబ్ మేళా: ఎమ్మెల్యే ఆదిమూలం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించాలన్న ఉద్దేశంతో మెగాజాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. శుక్రవారం స్థానిక దాసు డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ పరంధాం పర్యవేక్షణలో జిల్లా నైపుణ అభివృద్ధి అధికారి లోకనాథం ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రవి,వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్,టిడిపి మాజీ మండల అధ్యక్షులు పరమశివం,టిడిపి మండల నాయకులు లోకయ్య రెడ్డి,ఎంపీటీసీ బాలసుందరం రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ చదువుకున్న యువత యువకులకు వారి నైపుణ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రైవేటు పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో ఏర్పాటు కావడంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడిందన్నారు. నిరుద్యోగులు కూడా వారి నైపుణ్యాన్ని బట్టి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు శివకుమార్,మంగయ్య, పుల్లయ్య, అంబేద్కర్ వెల్ఫేర్ మండల అధ్యక్షులు రమణ,అద్వకేట్ రాజ టిడిపి నాయకులు మురళి (చికెన్ చిన్న)జడేరిబాబు శశిమోహన్ నాయుడు, బిజెపి నాయకులు మునికృష్ణయ్య, జనసేన నాయకులు బాలమురళీకృష్ణ నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో చేస్తున్న సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే ఎన్ విజశ్రీ

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** రాష్ట ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో చేస్తున్న సేవలు అబినందనీయమని సూళ్లూరుపేట శాశన సభ్యురాలు డాక్టర్ ఎన్ విజశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ ప్రాంతంలో ఉన్న క్యాంప్ కార్యాలయంలో అనారోగ్యంతో భాద పడుతున్న చిన్నారి మ గర్ల శాన్వి, చికిత్స కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరురైన 5 లక్షల 33 వేలు రూపాయలకు సంబంధించి లెటర్ ఆఫ్ కెడిట్ యల్. ఓ. సి.ని ఎమ్మెల్యే చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికి మా నాయుకుడు చంద్ర బాబు నాయుడు మాత్రం ఇటు అభివృద్ధి అటు సంక్షేమం రెండు సమానంగా చూస్తు వైద్యరంగ లో పేదలకు మెరుగైన వైద్యం అందించి వారి కుటుంబానికి సహకరిస్తున్నారని అన్నారు. ఈ కార్య గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు సూళ్లూరుపేట నియోజక ఇన్ చార్జీ నెలవ ల సుబ్రమణ్యం, సూళ్లూరుపేట పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, మండల తెలుగు దేశం అధ్యక్షులు కొక్కు శంకరయ్య, తడ మండల జడ్పిటి సి. సభ్యురాలు ఇందుమతి, ఎ.జి.కిషోర్, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవకులకు మరింత మెరుగైన శిక్షణ

**- శ్రీవారి సేవలో వివిధ రంగాల నిపుణుల భాగస్వామ్యం**
**- టీటీడీ ఈఓ శ్యామలరావు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులకు మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో శ్యామల రావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అధికారులతో ఆయన సమీక్ష, సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా దక్షిణ భారత దేశం నుంచి శ్రీవారి సేవ చేసేందుకు శ్రీవారి సేవకులు అధిక సంఖ్యలో తిరుమల వస్తున్నారని వారందరికి ప్రణాళికా బద్ధంగా శిక్షణ ఇచ్చి అత్యుత్తమ సేవకులుగా తీర్చి దిద్దేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాక మెడికల్, విద్య, ఇంజనీరింగ్, ఐటీ, క్యాటరింగ్, కల్చరల్, గోసేవ తదితర రంగాల నుండి నిపుణులను శ్రీవారి సేవలో భాగస్వామ్యం చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారి సేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకుగాను ఐటీ అప్లికేషన్ లో అవసరమైన మార్పులు చేయాలన్నారు.ఇప్పటికే మరింత మెరుగైన శ్రీవారి సేవపై శిక్షణ కోసం పుట్టపర్తి, ఈశా పౌండేషన్ , ఆర్ట్ ఆప్ లివింగ్ తదితర సంస్థల నుండి అభిప్రాయాలను సేకరించారని, సదరు నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు. శిక్షణలో మెడిటేషన్, యోగా, నైపుణ్యాభివృద్ధి, వైద్య సేవలు, సామర్థ్యాల పెంపు, అభిప్రాయ సేకరణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే శిక్షణ తీసుకున్న సీనియర్ శ్రీవారి సేవకులను మాస్టర్ ట్రైనర్స్ గా తీర్చిదిద్దాలని సూచించారు. శ్రీవారి మహాత్యం, తిరుమల ప్రాముఖ్యత, శ్రీవారి సేవ విధి, విధానాలు, సేవా నిరతి, మరింత నాణ్యమైన సేవలు, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ శిక్షణ జిల్లా స్థాయిలోను, ప్రాంతీయ స్థాయిలలోను, తిరుమలలోను ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, డీన్ అల్లాడి మోహన్, జీఎం ట్రాన్స్ ఫోర్ట్ శేషా రెడ్డి, అన్నదానం ప్రత్యేక అధికారి జీఎల్ ఎన్ శాస్త్రీ, డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్, డివైసిఫ్ శ్రీనివాసులు, బర్డ్ వైద్యులు డా. రామమూర్తి, సీఎంవో డా. నర్మద తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో విస్తృతంగా యాంటీ లార్వా కార్యక్రమాలు

**- నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్**




**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరంలో యాంటీ లార్వా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పరిష్కరించుకొని శుక్రవారం నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. నాగాలమ్మ దేవాలయం వెనక నిల్వ నీటిలో దోమల లార్వాల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేశారు, మలాథిన్ పిచికారి చేశారు. చర్చి వీధిలో పరిధిలోని మురుగునీటి కాలువల్లో దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయించారు. మలేరియా అవగాహన దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా యాంటీ లార్వా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు చెప్పారు. నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేస్తున్నామని, మురుగునీటి కాలువల్లో మలాథిన్ పిచికారి చేయిస్తున్నట్లు చెప్పారు. దోమలు నియంత్రణకు నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దోమల నియంత్రణకు స్థానిక ప్రజలు గృహాల వద్ద నిల్వ నీరు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## కంచి గరుడ సేవను కన్నుల విందుగా నిర్వహించండి

**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ నగరి పట్టణంలో టీటీడీ అనుబంధంలో నున్న శ్రీ కరియ మాణిక్య స్వామివారి కంచి గరుడ సేవ ఉత్సవాన్ని మే 13వ తేదీ అంగరంగ వైభవంగా జరిపించాలని ఆలయ సలహా సభ్యులు, స్థానిక భక్తులు అధికారు లను కోరారు. ప్రతి సంవత్సరము జరుగు ఈ ఉత్సవ మును తిలకించుటకు పరిసర ప్రాంత గ్రామల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని అందుకు దీటుగా స్థానిక భక్తులందరూ కూడా వారి వారికి తోచినటువంటి వివిధ రకాలైన ప్రసాదములు మజ్జిగలు, శీతలపానీయాములు, అన్నదాన కార్యక్రమం భక్తులందరికి కూడా పంపిణీ చేస్తారని సభ్యులు తెలిపారు. అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు గావించి మంగళ వాయిద్యములు, కోలాటములు, వేషధారణ ఇతర నృత్య కళాకారులచే వాహనం ముందు జరుగునట్లు, ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ స్వామివారికి గజమాల అలంకరణ ఏర్పాటు చేయగలరని సూచనలు తెలిపారు, నావంతు స్థానిక సభ్యుల సహకారంతో , కరపత్రములు, ఎన్ సి సి వాలంటీర్లను స్థానిక ప్రిన్సిపాల్ సహకారంతో ఏర్పాటు చేయగలవని సభ్యులు తెలిపారు. ఈ



కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి స్థానిక ఆలయాల (ఏఈఓ) మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి అన్ని విధాల" కంచి గరుడు సేవ " బ్రహ్మాండంగా జరిగే దానికి ప్రత్యేక చొరవ తీసుకుం టామని తెలిపారు. కార్యక్రమంలో ( ఏ ఈ ఓ) రవి సూపర్డెంట్యం కర్ ఆలయ ఇన్స్పెక్టర్లు వెంకటరమణ, గుణశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు ధన్వంత ఆచార్యులు నరసింహమూర్తి, సిబ్బంది, ఆలయ సేవా సభ్యులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి దారుణం

**- డిప్యూటీ మేయర్లు ముద్ర, ఆర్‌సి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణలు అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందినా వారికి నగరపాలక సంస్థ కార్యాలయం ముందు గురువారం కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయకులపై దాడులు చేయడం దారుణమని అన్నారు. వసుదైక కుటుంబంగా జీవిస్తున్న భారతీయులపై మతం పేరుతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సుమారు 28 మందిని కాల్చి చంపడం ఎంతో బాధను కలిగించింది అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవదేవుడిని ప్రార్థిస్తూ వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎస్.కి.బాబు, నరసింహ ఆచారి, నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, మేనేజర్ హాసీమ్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాలో ఐదువేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకంకు ప్రత్యేక చర్యలు : డ్వామా పిడి రవికుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో ఐదువేల ఎకరాలలో పండ్ల తోటల పెంపకం కు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని చిత్తూరు జిల్లా డ్వామా పిడి రవికుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడి మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక సంవత్సరంలో చిత్తూరు జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉపాధి హామీ పథకం ఉద్యాన శాఖ లు సంయుక్తంగా జిల్లాలో ఐదువేల ఎకరాలలో



పండ్ల తోటల పెంపకం కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని ఇందులో భాగంగా మామిడి ,జామ, కొబ్బరి ,దానిమ్మ, అల్లి నేరేడు, చింతకాయ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, మొదలైన రకాల పండ్ల తోటల పెంపకం చేపట్టవచ్చు అలాగే పూల సాగు మల్లె, రోజా, జాజి ఇతర పంటలు సాగు చేయవచ్చని ఆ సక్తి కలిగి ఉపాధి హామీ జాబ్ కార్డు గల ప్రతీ ఒక్క చిన్న సన్నకార రైతులు ప్రతి ఒక్కరు పండ్ల తోట పెంపకం కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మండల పరిధిలోని ఉపాధి హామీ పథక కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారాలు కార్యాలయంలో అందుబాటులో ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క రైతు ఈ నెల చివరిలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## రైతులకు ఆర్థిక వెసులుబాటు ఇవ్వడానికే సబ్సిడీ పై పనిముట్లు పంపిణీ : విప్ శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగంలో రైతులకు ఆర్థిక వెసులుబాటు ఇవ్వడానికే సబ్సిడీ పై పనిముట్లు పంపిణి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కోన్నారు. వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం తొడ్పాటు అందించడానికి రైతులకు ఆర్థిక వెసులుబాటు ఇవ్వడానికి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పై పనిముట్లు పంపిణి చేసే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీ.ఎస్.మునిరత్నం, మండల అధ్యక్షులు ప్రేమాకుమార్ లు పాల్గోన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న పంటలకు ఆధునిక వ్యవసాయ సాగు విధానాలను తెలియజేయాలన్నారు. ఇందులో భాగంగా గతంలో ఎన్నడూ లేనంతగా వ్యక్తిగత పనిముట్లు సబ్సిడీ పైన ఇస్తారన్నారు. బడుగు, బలహీన, చిన్న, సన్నకారు ఎస్సీ ఎస్టీ రైతులకు సబ్సిడీ పైన రోటోవేటర్స్, మడకలు, కలుపు తీసే యంత్రాలు, పవర్ టిల్లర్, పెట్రోల్ పంపులు, బ్యాటరీ పంపులు ఇస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుప్పం మండలానికి సంబంధించి 88.3 లక్షల విలువైన పనిముట్లు మంజూరు అయ్యాయన్నారు. ఇందులో సబ్సిడీ 388180 రూ.ఇంకా ఎవరైనా కావాల్సిన వాళ్ళు రైతులు ఉంటే దరఖాస్తు చేస్కోవాలని తెలిపారు. భుసారా పరీక్షలు ప్రభుత్వం పూర్తి ఉచితంగా నిర్వహించడం జరుగుతుందినీ, రైతులు ఎవరైనా వారి నేలలో పరీక్షలు చేయించుకోవాలి అంటే వ్యవసాయ కార్యలయానికి సంప్రదించాలని తెలిపారు.గతంలో నిర్వహించిన భుసారా పరీక్షలు కు సంబంధించి సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నడుమూరు సర్పంచ్ జెకె సంతోష్, నూలుకుంట వసంతమ్మ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## వేసవి ఎండల తీవ్రత రీత్యా చలివేంద్రం ఏర్పాటు : ఆర్డీఓ



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఆర్డీఓ కార్యాలయానికి వచ్చే ప్రజలకు కార్యాలయ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులకు, పాదచారుల సౌకర్యార్థం వేసవి ఎండల తీవ్రత రీత్యా శుక్రవారం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం వెలుపల చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీఓ రామ్మోహన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తాసిల్దారులు కూడా తమ కార్యాలయాలకు వివిధ సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు తమ కార్యాలయాల పరిధిలో ఈ చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో కార్యాలయ డివిజనల్ పాలనాధికారిణి ఝాన్సీ లక్ష్మి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పబ్లిక్ గ్రీవెన్స్‌లో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే భాను



**నగరి, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, నగరి నియోజకవర్గం పార్టీ కార్యాలయ ఆవరణలో పబ్లిక్ గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలురకాల సమస్యలపై నియోజకవర్గ ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి, తక్షణం సమస్యల పరిష్కారం కు కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.

## విఎస్ఎస్ ఛైర్మన్‌గా షబ్బీర్ బాషా, వైస్ ఛైర్పర్సన్‌గా వన్నికా సత్యవేలు ఎన్నిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** విఎస్ఎస్ ఛైర్మన్ గా షబ్బీర్ బాషా, వైస్ ఛైర్పర్సన్ గా వన్నికా సత్యవేలు ఎన్నికైనట్లు టీడీపీ నాయకులు తెలిపారు.కుప్పం మండల పరిధిలోని వేపూరు మిట్టపల్లి పంచాయతీ విఎస్ఎస్ ఛైర్మన్ గా షబ్బీర్ బాషా, వైస్ ఛైర్పర్సన్ గా వన్నికా సత్యవేలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలపతి, లీలా వెంకటేష్, మంజునాథ్, కనకరాజ్, ఇమ్రాన్, శివప్రసాద్, లోకేష్ రాయల్. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి నాయకుల మానవహారం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండించిన గంగాధర నెల్లూరు జనసేన పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల ఫైనాన్స్ కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నా యుగంధర్ మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాది దాడిని ఖండిస్తూ ఇలాంటి దుశ్చర్యలో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో గాండ్ల మిట్ట కూడలి వద్ద నినాదాలు చేపట్టారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్న తరుణంలో మూకరుల వికృత దాడికి బలైన మన భారతీయులకు సంతాపంగా తెలిపారు.కుల మతాల పార్టీ భేదాలు లేకుండా ప్రతి భారతీయ పౌరుడు వ్యతిరేకించాలని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడాలంటే టెర్రరిస్టులకు అలాంటి ఆలోచనలు కూడా రాకుండా ఉండేలా భయాందోళన కలిగించేలా భారత ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చంగల్రాయ యాదవ్, మాజీ మండల కార్యదర్శి హేమంత్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, రవి యాదవ్, బిజెపి నాయకుడు నడింపల్లి రోహిత్ జనసేన పార్టీ ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవ ర్యాలీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తెర పల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం పురస్కరించు కొని వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వర్ మాట్లాడుతూ మలేరియా అంతం-మన పంతం, వేపాకు పొగ-దోమలకు సెగ, దోమతెరలు వాడుదాం - ఆరోగ్యంగా ఉందాం, పలు రకాల నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.. అలాగే మానవహారం నిర్వహించి ప్రజలకు మలేరియా జ్వరం పైన అవగాహన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాలిసెట్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు



**సత్యవేడు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 30వ తేదీన నిర్వహిస్తున్న పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు ఆన్లైన్ మోడ్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తిరుపతి జిల్లా సత్యవేడు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషా దేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025 పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర సాంకేతిక విద్య,శిక్షణ బోర్డు హాల్ టికెట్లను ఆన్లైన్లో విడుదల చేసింది అన్నారు. వెబ్సైట్లోకి వెళ్లి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. పాలిసెట్ పరీక్షలు రాసేవారు ముందుగానే వారి హాల్ టికెట్లను ఆన్లైన్ మోడ్లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.ఆఫ్లైన్లో అందుబాటులో ఉండదన్నారు.

## జాతీయ స్థాయి ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి సీబీఎస్ఈ తో కలిసి సీబీఎస్ఈ పాఠశాలల ప్రిన్సిపాళ్లకు ఏప్రిల్, 2025 తేదీలలో రెండు రోజుల జాతీయ స్థాయి ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఇండియాలోని వివిధ రాష్ట్రాల నుండి 50 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొ. పి. విజయలక్ష్మి, డీన్, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హ్యూమానిటీస్ అండ్ మానేజ్మెంట్, ప్రొ. టి.సుధ, డీన్, స్కూల్ ఆఫ్ సైన్సెస్ విశ్వవిద్యాలయం మహిళలను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి 42 ఏళ్ళ క్రితం స్థాపించబడిందని, గురువులు తమ జ్ఞానం, నైపుణ్యాలు, నైతిక విలువలను విద్యార్థులకు సరిగ్గా అందించడమే సమాజం ఉపాధ్యాయులకు అప్పగించిన బాధ్యత అని అన్నారు. ప్రవేశం, సమానత్వం, నాణ్యత, అందుబాటు, బాధ్యత అనే ఐదు ప్రధాన సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకున్న జాతీయ విద్యా విధానం 2020 భవిష్యత్తులో జాతీయ ప్రపంచ స్థాయి సవాళ్ళను ఎదుర్కొనే విధంగా యువ మేధావులను సిద్ధం చేసేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఇక్కడ అధ్యాపకులు అందరూ లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ లో శిక్షణ పొందాలని, కొత్తగా చేరే విద్యార్థినులందరికీ మొదటి సెమిస్టర్ లోనే లైఫ్ స్కిల్స్ పై అవగాహన కల్పించి వారు అర్థవంతమైన జీవితాన్ని గడిపే వ్యక్తులుగా తయారు చేస్తామని అన్నారు. అంతేకాక యూనివర్సిటీ లో విద్యతో పాటు చేపడుతున్న వివిధ కార్యక్రమాలైన పరిశోధన, సామాజిక సేవ కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్స్, ప్రాజెక్ట్స్, మెంటార్షిప్ విధానం, ఇండక్షన్ ప్రోగ్రాం, కెరీర్ కౌన్సిలింగ్ ఎంట్రప్రెన్యూర్షిప్ మొదలైన అంశాలను గూర్చి వివరించారు. ప్రొ. టి.జి అముదవల్లి, NEP కోఆర్డినేటర్ మాట్లాడుతూ కార్యక్రమ లక్ష్యాలను, పాఠశాల విద్యలో, 2020 కాగ్నిటివ్ నైపుణ్యాల అభివృద్ధిపై మాత్రమే కాకుండా, సామాజిక మరియు భావోద్వేగ నైపుణ్యాలపై కూడా గట్టి పట్టుదలతో ఉందనీ అన్నారు. 2020 ప్రకారం, ప్రతి పాఠశాలలో ఒక నైపుణ్య విషయాన్ని తప్పనిసరిగా చేర్చాలని చెప్పారు. విద్యార్థులకు సరికొత్త సాంకేతిక పోకడల పైన అవగాహన కల్పించాలని అలానే వారికి స్ఫూర్తిని కలిగించే విజయ గాధలను కూడా వివరించాలని సూచించారు. టీచర్స్ కి ఇలాంటి ఎక్స్‌పోజర్ విజిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, ఆన్‌లైన్‌లో కూడా ఇలాంటి నైపుణ్య కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వీటి ద్వారా టీచర్లు లబ్ధి పొందాలని కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో డీన్లు, వివిధ రాష్ట్రాలనుండి విచ్చేసిన 50 మంది సి.బి.ఎస్.ఈ ప్రిన్సిపాల్ లు విద్యా విభాగం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు ప్రణాళికతో ప్రథమ స్థానం

### : జిల్లా పంచాయతీ అధికారి



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** ముందస్తు ప్రణాళిక ద్వారా జిల్లా వ్యాప్తంగా పన్నులు, పన్నేతర వసూళ్ళలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం సాధ్యమైందని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు తెలిపారు. శుక్రవారం నగరం లోని స్థానిక జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిపిఓ సుధాకర్ రావు మాట్లాడుతూ జిల్లా లో గత సంవత్సరంలో మిగిలిపోయిన పన్నులు, పన్నేతర వసూళ్ళు, ఈ ఆర్థిక సంవత్సరంలో ఉన్న డిమాండ్ మొత్తం కలిపి 24 కోట్ల రూపాయలకు గాను రూ. 22 కోట్లు వసూలు చేసి 88 శాతంతో రాష్ట్రంలో చిత్తూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అవార్డు తీసుకోవడం అత్యంత ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బిల్ కలెక్టర్ యూనియన్ నాయకులు డిపిఓను అయన కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పురుషోత్తం, కార్యదర్శి ఎస్ సాదిక్, లీలా కృష్ణారెడ్డి, హేమచంద్ర రమణయ్య గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరి రంగన్‌కు ఘన నివాళి





**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** ఇస్రో మాజీ చైర్మన్ కె. కస్తూరి రంగన్ (84) బెంగుళూరు లోని తన నివాసంలో శుక్రవారం ఉదయం తది శ్వాస విడిచారు. ఈయన 1994 నుండి 2003 వరకు ఇస్రో చైర్మన్‌గా ఉన్న కస్తూరి రంగన్. పి.ఎస్. ఎల్వి, జి ఎస్. ఎల్వి, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు, 2020 జాతీయ విద్యా విధానం రూపకల్పన, చైర్మన్ గ నియమితులయ్యారు, అంతే కాకుండ జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం ఛాన్సలర్ గా కూడ కస్తూరి రంగన్ పనిచేసి న సంగతి తెలిసిందే. అంతే కాకుండ 2003 - 2009లో రాజ్య సభ సభ్యునిగా ఉన్న కె.యస్.రంగన్. పద్మ శ్రీ, పద్మ భూషన్, లాంటి పురస్కారాలు అందుకున్నారు. ఆయన ఎంపి. నిదుల నుండి సూళ్లూరుపేట పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న హేరి టె జి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మహోన్నతుడు కస్తూరి రంగన్‌కి శ్రీ హరి కోటలో వస్తూరి రంగన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## దోమ కాటును నివారిస్తే మలేరియా వ్యాధి రాదు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** దోమ కాటును నివారించడం ద్వారా మలేరి యా వ్యాధి బారిన పడకుండా ఉండొచ్చని దాసుకుప్పం పిహెచ్సీ వైద్యులు అరుణ్ కిషోర్ చెప్పారు.శుక్రవారం దాసుకుప్పం పిహెచ్సి ఆధ్వర్యంలో మలేరియా నివారణ దినోత్సవం నేపథ్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ కిషోర్ మాట్లాడుతూ ముఖ్యంగా శిశువులు, ఐదు సంవత్సరాలలో పిల్లలు, గర్భిణులు హెచ్ఐవి బారిన పడ్డ వారికి మలేరియా వ్యాధి అధికంగా అటాక్ అవుతుంది అన్నారు.శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,తీవ్రమైన అలసట, ముదురు లేదా రక్తసితమైన మూత్రం,అసాధారణ రక్తస్రావం వంటివి మలేరియా వ్యాధి లక్షణాలుగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం సూపర్వైజర్ నాగజ్యోతి,ఎంపిహెచ్ఎ షణ్ముఖనాథ్, ల్యాబ్ టెక్నీషియన్ మురళి మోహన్, సచివాలయం ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జమ్ము కశ్మీర్ పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు అమానుషంగా చంపడాన్ని శ్రీకాళహస్తి పట్టణం ముస్లిం సోదరులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం నమాజ్ అనంతరం పెద్ద మసీదు వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. మృతులకు సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఉగ్రవాదుల దాడులపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ కోరారు. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ. భారత దేశంలో హిందూ ముస్లింలు బాయ్ బాయ్ అంటూ సంభోదించు కుంటూ జీవనం సాగిస్తున్నామని, ఇలాంటి సంఘటన వల్ల మత విద్వేషాలు ఏర్పడతాయని తమ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలో మత విద్వేషం రెచ్చగొడుతున్న మతోన్మాదులనుంచి కేంద్రం ప్రభుత్వం దేశాన్నిరక్షించి దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ప్రజలంతా ఐక్యంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్ర మంలో ముత్తవల్లి. అక్రమ్. అంజద్ బాషా. గవర్నమెంట్ ఖాజీ. మున్నా, షాకిర్ అలీ. ఖలీల్ బాషా. షఫీ. రెహనా మౌలానా. షరీఫ్. సాదిక్ బాషా, ఇస్మాయిల్ తదితర మైనార్టీలు పాల్గొన్నారు.

## 27 నుండి తైక్వాండో ఉచిత శిక్షణ ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు మరియు డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ఈ నెల 27వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఉచితంగా తైక్వాండో శిక్షణ ప్రారంభమవుతుందని గ్రాండ్ మాస్టర్, టీటీడీ విద్యాసంస్థల తైక్వాండో కోచ్ డాక్టర్ కొమ్మినేని గోపి నాయుడు ప్రకటనలో తెలిపారు. టీటీడీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న శ్రీగోవిందరాజ హై స్కూల్ లో ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. మే1 నుంచి 31వ తేదీ వరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా రెగ్యులర్ గా వచ్చే క్రీడాకారులకు శాప్ వారు అందించే సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. బాలికలకు శిక్షకురాలిగా భవిష్య మరియు బాలలకు శిక్షకుడిగా ధీరజ్ వ్యవహరిస్తారని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థినీ, విద్యార్థులందరూ ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 98853 71500, 70135 91635 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## బలిజ, తెలగ, ఒంటరి సామాజిక కులాల వర్గాలకు డీఎస్సీకి దరఖాస్తు స్వీకరణ

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు కాపు కార్పోరేషన్ ద్వారా ఇటివల విడుదల అయిన ఎ.పి. డి.ఎస్.సి నోటిఫికేషన్ -2025 క్రింద దరఖాస్తు చేసుకోనున్న యస్.జి.టి స్కూలు అసిస్టెంటు ఉద్యోగ ఆశావాహులకు ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారని, ఈ సందర్భంలో చిత్తూరు జిల్లాలోని యావన్మంది బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గంనకుచెంది పై తెలిపిన ఉద్యోగ నియామక నోటిఫికేషన్ ప్రకారం అన్ని అర్హతలు కలిగి ఆన్ లైన్ ద్వారా శిక్షణ తీసుకొనుటకు మీకు ఆసక్తి వున్నట్లైతే ఈ క్రింది తేది: 25.04.25 నుండి తేది : 28.04.25 లోపు ఆన్ లైన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొనవలసినదిగా జిల్లా వెనుకబడిన తరగతుల సేవ సహకార సంఘం ఈడి శ్రీ దేవి ఒక ప్రకటనలో తెలిపారు.

## 27న ఉచిత నేత్రవైద్య శిబిరం

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక రాముల వారి గుడి వీధి జైన్ ప్రార్థనా మందిరంలో ఈనెల 27వ తేదీ ఉదయం 7 గంటల నుంచి చిత్తూరు జైన్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్య క్షులు సుభాషజైన్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. తిరుపతి అరవింద నేత్ర వైద్యశాల డాక్టర్ల సహకారంతో మధ్యాహ్నం 12 గంటల వరకు కంటి రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## దోమ కాటును నివారిద్దాం... మలేరియా వ్యాధిని అరికడదాం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ బాలు ఆధ్వర్యంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు. ఆస్పత్రి సిబ్బంది కలిసి దోమల నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారి డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని విష దోమలను నిర్మూలన చేయాలంటే దోమలు పుట్టకుండా ఇంటిని తరచూ శుభ్రం చేసుకోవడం దోమతెరలను వాడడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే ప్రోగ్రాం నందు ఏఎన్ఎం లను ప్రతి ఇంటికి పంపించి దోమలు అభివృద్ధి చెందకుండా ఇంటి ఆవరణంలో కొబ్బరి బోండాలు టైర్లు నిల్వ ఉంచిన నీటిలో లార్వా అభివృద్ధి చెందకుండా చేయడం వలన దోమలు పుట్టకుండా చేయవచ్చును అని ప్రతి ఇంటి సభ్యులకు తెలియజేయమని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వైద్యాధికారి డాక్టర్ బాలు, సూపర్వైజర్ కళావతి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ప్రభుత్వ విప్ పర్యటన

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే వి.ఎం థామస్ శనివారం ఉదయం 10:30కు కార్వేటినగరం పట్టణం, సంపత్ వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "మైనారిటీ గవర్నమెంట్ ఖాజీ కార్యాలయాన్ని ప్రారంభం చేస్తారు. ఆ తర్వాత ఉదయం 11:30 నిమిషాలకు కార్వేటినగరం, అల్లాగుంట నందు నియోజకవర్గ పాస్టర్లు ఏర్పాటుచేసిన "పాస్టర్స్ ప్రేయర్ మీటింగ్" కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ఎన్ డి ఏ ఓటమి కూటమి నాయకులు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

## కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులు పట్ల ప్రవర్తించిన తీరు సహించ రానిది

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కర్ణాటక ప్రభుత్వం విద్యార్థుల పట్ల వ్యవహరించిన తీరు సరైనది కాదని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ప్రభుత్వం ఆచారాలు, వ్యవహారాలుపై విషపూరిత విధానాలు ప్రేరేపించటం కర్ణాటక ప్రభుత్వ పనితీరు దివాలా తీసినట్టుంది. కర్ణాటక రాష్ట్రం లోని అన్ని కుల, మత ఆచారాలను సమాన దృష్టితో చూసి విలువలు కాపాడ వలసిన అధికారులు కేవలం బ్రాహ్మణ విద్యార్థి జంధ్యం తొలగించి పరీక్ష హాల్‌కు ప్రవేశం కల్పించుతాం అని వేధించటం సహించరానిది. చరిత్ర హీనులుగా మిగిలిపోయే ప్రభుత్వాలు భవిష్యత్తులో కాలగర్భంలో కలిసిపోతాయని ఇకనైనా హిందూ ధర్మ ఆచారాలకు ప్రతీకలు అయిన బ్రాహ్మణుల మనోభావంను దెబ్బతీసిన కర్ణాటక ప్రభుత్వం బేషరత్తుగా క్షమాపణ చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య పురోహిత, అర్చకులు, మహిళా సంఘం ప్రతినిధులు కోరారు.

## ప్రకృతి వ్యవసాయానికి నాంది పీఎండిఎస్ విధానం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయానికి మొట్టమొదట పాటించాల్సిన పద్ధతి పిఎండిఎస్ ( ఫ్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్) విధానాన్ని పాటించడంతో ప్రకృతి వ్యవసాయానికి నాంది పలుకుతామని తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ వి.షణ్ముగం అన్నారు. శుక్రవారం మండలంలోని కుప్పం బాదురు పంచాయతీ వడ్డీ కాలువ గ్రామంలో ఎల్ టు లాలెమ్మ మామిడి తోటలో డిపిఎం షణ్ముగం ఆధ్వర్యంలో మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ కలిసి 30 రకాల విత్తనాలతో దాదాపు 300 కిట్లు (ఒకటి 10 కేజీలు) తయారు చేశారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ రైతులందరికీ ప్రకృతి వ్యవసాయ విధానాలను, ముఖ్యంగా రామచంద్రపురం మండలం ప్రకృతి వ్యవసాయ మోడల్ మండలంగా ఉన్నందున ప్రతి రైతుకు పిఎండిఎస్ పద్ధతి వలన కలుగు ప్రయోజనాలు రైతులకు తెలియపరిచే విధంగా ప్రతి ఒక్క ప్రకృతి వ్యవసాయ కార్యకర్త పనిచేయాలని. ముఖ్యంగా వేసవికాలంలో భూమిని కప్పి ఉంచడానికి భూసారవంతాన్ని కాపాడడానికి ముఖ్యమైన మార్గం పీఎండిఎస్ విధానమని తెలియపరిచారు. ఈ సందర్భంగా జిల్లా యాంకర్ రవిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయ సాగుపై ప్రత్యేక దృష్టి సారించారని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు పూర్తిగా తెలియపరిచే విధానంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం పిఎండిఎస్ కిట్స్‌ను సిబ్బందికి , రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, మండల టీం లీడర్ విమల, ఎంటిలు రంగయ్య, గీతా రాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న పలమనేరులో 5 కేంద్రాల్లో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈ 30వ తేదీ ఉదయం 11 గంటల నుండి 01 గంట వరకు జరగబోయే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పాలీసెట్ - 2025) నిర్వహణకి సంబంధించి పలమనేరులోని కేంద్రాల కో-ఆర్డినేటర్లతో సంబంధిత శాఖల సిబ్బందితో పలమనేరు ఆర్.డి.ఓ. పి.భవాని తన చాంబర్ లో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.... పలమనేరు పరిధిలో సుమారు 1621 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కాబోతున్నారని తెలిపారు. ఇందుకోసం పలమనేరు పట్టణంలో 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినిది.ఆయా కేంద్రాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హాల్ టికెట్స్ ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకున్న విద్యార్థులు పరీక్షకు గంట ముందు ఆయా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఉండుటకుగాను పాలిసెట్ కో-ఆర్డినేటర్లలు రెవెన్యూ, పోలీసు మున్సిపల్ విద్యుత్, వైద్య, ఆర్. టి. సి. విద్యా శాఖల సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగినది. పోలిసుల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో త్రాగునీటి వసతి, సానిటేషన్, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తగిన జాగ్రతలు తీసికొని ఓ.ఆర్.ఎస్ పాకెట్లు తగిన మందులు మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చెయ్యాలని అర్బన్ తహసిల్దారుని ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు, విద్యా శాఖల సిబ్బందితో స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆర్.డి.ఓ. ఆదేశించారు. పై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి 30.04.2025 నాడు జగబోవు పాలీసెట్-2025 ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ సమావేశానికి పలమనేరు కో-ఆర్డినేటర్ డా మహమూద్, జిల్లా కో-ఆర్డినేటర్ డా. జగన్నాథరావు, పలమనేరు తహసీల్దారు మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి, ఇన్స్పెక్టర్ స్వర్ణ తేజ, పలమనేరు, ఇన్స్పెక్టర్ గంగవరం, ఆర్ టి సి డిపో మేనేజర్ స్వామి, ఏపీ ఎస్ పి. సి డి ఎల్, ఎంఈఓ లీలారాణి,తదితరులు హాజరయ్యారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** పెయింటర్ గా పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన మురుగేష్ బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వం 1 లక్షా 50 వేల రూపాయలు చెక్కును విడుదల చేసింది. ఈ చెక్కును ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలం క్రితం కుప్పం పట్టణంలో చోటుచేసుకున్న ప్రమాదంలో చందం గ్రామం హరిజనవాడకు చెందిన మురుగేష్ ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. పెయింటర్ గా పనిచేస్తూ జీవనం కుటుంబ పోషణ చేసుకుంటున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ ఆర్థిక సాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హజరత్ నూర్షావలి బాబా దర్గాలో చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పుంగమ్మ చెరువు కట్టపై వెలసి ఉండు హజరత్ నూర్షావాలి బాబా ఉరుసు సందర్భంగా మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం 11 గంటల ప్రాంతంలో దర్గాలో సందర్శించిచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ భాషా మున్సిపల్ చైర్మన్ ఆలిమ్ భాషా ఎంపీపీ భాస్కర్ రెడ్డి పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని శేషాపురం నందుగల మహారిషి రాక్ ఫోర్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పిం చబడునని చైర్మన్ జయశంకర్ ఆదేశాల మేరకు, ప్రిన్సిపల్ మౌనిక మీడియాతో మాట్లాడుతూ ఫ్రీ ప్రైమరీ, ప్రైమరీ నుండి హై స్కూల్ వరకు అడ్మిషన్స్ జరుగుచున్నవని, ఈ 2025వ సంవత్సరం ఐఐటి మహారిషి స్కూల్ నందు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ప్రైమరీ నందు సిబిఎస్ సిలబస్ చెబుతారని, వెల్ క్వాలిఫైడ్ టీచర్స్ కోసం ఎవరైతే మొగ్గు చూపుతారో వారికి మే 1, 2వ తేదీల్లో మూడు దశల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. తదుపరి డెమో క్లాసెస్ చెప్పవలసి ఉంటుంది. ఇంటర్వ్యూలో పాల్గొన్న తలచిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకురావాలని ప్రిన్సిపల్ మౌనిక తెలిపారు. స్కూల్ నందు ఖాళీగా ఉన్న పోస్టు వివరాలు.. ప్రీ ప్రైమరీకి మదర్ టీచర్ కావాలని, ప్రైమరీకి ఇంగ్లీష్ తెలుగు ప్రైమరీకి ఇంగ్లీషు, తెలుగు, హిందీ, మ్యాథ్స్, ఇవిఎస్.. హై స్కూల్ నందు ఇంగ్లీష్, హిందీ, బయాలజీ ఫిజిక్స్, మ్యాథ్స్, కేర్ టేకర్, ట్రైనర్స్ పోస్టు ఖాళీగా ఉన్నవని తెలిపారు. సంప్రదించవలసిన వారి నెంబర్లు.9789196395,7670959430.

## నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలువలు నాసిరకంగా ఉన్నాయి. వాటిపై ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా నిర్మించిన కాలువలకు ఒకరోజు వాటర్ ట్యాంక్ తెప్పించి కాలువలకు నీళ్లు పోసి తడుపు తున్నట్టుగా ఫొటోలు దిగి వెళ్లిపోయారు. ఆతర్వాత నీళ్లు పోసి తడపడం మర్చిపోయారు కాలువల్లో ఇరువైపులా మట్టి పోయక పోవ డం, కొన్నిచోట్ల తొవ్వి కాలువలు నిర్మించక పోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు కాలువలను పరిశీ లించి కాలనీ వాసులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. కొత్తగా నిర్మించిన కాలువలలో నీరు పోకపోవడంతో దోమలు బెడద విపరీతంగా ఉందని మురికి నీరు నిలవ ఉండడంతో దుర్గంధ భరితమైన వాసన వెదజల్లుతోందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికే సీజనల్ వ్యాధులతో అవస్థ పడుతుంటే మరోపక్క ఈ దుర్గంధ భరితమైన వాసనతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీసులకు సన్మానం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరు పోలీస్ స్టేషన్‌లో పరిధిలో 5 సంవత్సరాలకు పైగా సమర్థవంతంగా హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన పి. రామకృష్ణ చిల్లకూరు పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. అదేవిదంగా వారితో పాట మహిళ కానిస్టేబుల్‌గా విదులు నిర్వహించిన కె.రామసుబ్బమ్మ కూడ బదిలీపై ఓజిలి స్టేషన్‌కువెళ్లారు.ఈ సందర్భంగా వారిని స్థానిక ఎస్సై కె. నాగరాజు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్సై రాఘవయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 8మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## 12 దుంగలు, మోటారు సైకిల్ స్వాధీనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ పరిధిలో 8 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 12 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక మోటారు సైకిల్‌ను శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) హెడ్ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గనిర్దేశత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ విశ్వనాథ్ టీమ్ స్థానిక ఎఫ్బీఓ అనిల్ కుమార్‌తో కలసి గురువారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం ఉదయం క్వారీ పాయింట్ వద్ద కొంతమంది వ్యక్తులు, ఒక మోటారు సైకిల్‌తో కనిపించారు. వారిని పోలీసులు సమీపించే సరికి వాళ్ళు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. చుట్టుపక్కల వెతకగా సమీపంలోని 12 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టిబడిన వారిని తమిళనాడుకు చెందినవారుగా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించగా, వారిని డీఎస్పీలు శ్రీనివాసులు రెడ్డి, షరీఫ్‌లు విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పోలీస్‌స్టేషన్‌లో ప్రమాదం అంచున బాధితులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** 16వ నంబర్ జాతీయ రహదారి విస్తరణకు ముందు దూరంగా ఉన్న పోలీస్‌స్టేషన్ క్రమేణ రహదారికి అడుగుల్లో దూరానికి చేరింది. ఇక్కడకు నిత్యం వందలాది మంది ప్రజలు తమ బాధలు తెలుపుకునేందుకు వస్తూ పోతుంటారు. పెరిగిన అవసరాలకు అనుగుణంగా చిల్లకూరు పోలీస్‌స్టేషన్ మారక పోవడంతో వచ్చిన అధికారులు తమకు అనుగుణంగా ఉన్న వనరులతోనే స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే ఈ అభివృద్ధిలో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల రక్షణ గాలికొదిలేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. 16వనంబర్ జాతీయ రహదారి ఇప్పటికే నాలుగు వరుసల రహదారిగా ఉండగా దాన్ని ఆరు వరుసల రహదారిగా మార్పు చేస్తున్నారు. నాలుగు వరుసలకే పోలీస్‌స్టేషన్ వద్ద ఎక్కువ మంది వచ్చిన సమయంలో రహదారిపైకి బాధితులు వచ్చేస్తుంటారు. అది మారి ఆరు వరుసల నిర్మాణం పూర్తైతే పరిస్థితి ఊహించడానికే భయంకరంగా ఉంటుంది. ఎన్‌హెచ్ఎఐ అధికారులు ఆరు వరుసల రహదారి నిర్మాణంలో భాగంగా రహదారిపై ఉన్న అడ్డంకులు తొలగిస్తూ వంతెనల నిర్మాణం కూడ శర వేగంగా జరుగుతున్నాయి. జాతీయ రహదారుల సంస్థ అధికారులు విస్తరణలో అడ్డంకులు, నిర్మాణాల తొలగించేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెల్సింది. 16వ నంబర్ జాతీయ రహదారిపై పోటుపాళెం కూడలి వద్ద పై వంతెన నిర్మాణానికి అడ్డంకులు తొలగడంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. కూడలి పక్కనే ఉన్న పెట్రోల్ బంకును కూడ తొలగించేందుకు ఖాళీ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు తెల్సింది. దీనికితోడు కూడలి నుంచి 500 వందల మీటర్ల దూరంలోనే చిల్లకూరు గ్రామం ఉండడంతో గ్రామానికి అండర్ పాస్ నిర్మాణాం, సర్వీస్ రహదారి ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ నిర్మాణాలతో



జాతీయ రహదారి పోలీస్‌స్టేషన్ ముఖ ద్వారం వరకు వస్తుంది. అయితే రహదారి విస్తరణను పట్టించు కోకుండా చిల్లకూరు పోలీస్‌స్టేషన్ విస్తరణతో అక్కడకు వచ్చే బాధితులు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఆరు వరుసల రహదారి నిర్మిణంతో పోలీస్‌స్టేషన్‌కు రహదారికి మధ్య దూరం విస్తరణలో పూర్తిగా తొలగి పోతుందని ఎన్‌హెచ్ఎఐ అధికారులు పేర్కొంటున్నారు. దీంతో వచ్చిన బాధితులు పోలీస్‌స్టేషన్ వద్ద బాధితులు పెద్ద సంఖ్యలో గుమి కూడడం, వాహనాలు నిలపడం చేస్తుంటారు. పోలీస్‌స్టేషన్ ముఖ ద్వారం రహదారి వైపునే ఉండడతో వచ్చిన వాళ్ల రోడ్డుపైనే ఉండాల్సి ఉంటుంది. బాధితులు గుమి కూడిన సమయంలో జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలు అదుపు తప్పితే పెద్ద ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉంటుంది. పోలీస్ ఉన్నతాధికారులు ఇకనైనా చిల్లకూరు పోలీస్ వద్దబాధితుల రక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ స్థలం ఏర్పాటు చేసి నిర్మాణం జరిపిస్తే అన్ని విధాల బాగుంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

# జీతాలు కావాలంటే "వేట" మొదలు పెట్టండి...?

(మొదటిపేజీ తరువాయి)



అనుకుంటే వారిని పూర్తిస్థాయిలో రంగురంగు కలలు చెబుతూ విద్య పేరుతో దోపిడీకి సిద్ధమయ్యారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతుంటారు వారి ఉన్నత స్థాయిలో ఉండటానికి చదువే ప్రధాన ఆధారమని భావిస్తారు దీని కోసం ఉత్తమ విద్యా బోధన చేసే విద్యాలయాలలో చేర్పించాలని ఉద్దేశం ప్రతి ఒక్క తల్లిదండ్రులకు ఉంటుంది ఇదే ఆధారంగా అదునుగా తీసుకొని ప్రైవేటు పాఠశాలలు కార్పొరేట్ సంస్థలు పోటీలు పడి మరి కార్పొరేట్ హంగులు ఉన్నాయంటూ అన్ని రకాల వసతులు ఏర్పరిచామని మీ పిల్లల భవిష్యత్తుకు గ్యారంటీ మాదేనని రంగురంగు బ్రోచర్లతో అబద్ధపు వాగ్దానాలతో తల్లిదండ్రులను మోసం చేసే కార్పొరేట్ కేటుగాళ్లు సిద్ధమయ్యారు ,ఇంకా విద్యాసంవత్సరం పూర్తికాకముందే పరీక్షలు జరుగుతున్న సమయంలోనే సెలవుల కూడా ఇవ్వకముందు తదుపరి విద్య సంవత్సరంలో విద్య కోసం చేర్చించాలంటూ ఇంటి చుట్టూ ప్రదక్షిణ లు చేస్తున్నారు రాష్ట్రంలో ప్రధాన నగరాల నుండి కూడా కార్పొరేట్ స్కూల్ పిఆర్వోలు తిరుపతి, చిత్తూరు జిల్లాలపై రాబందుల్లా దిగిపోయారు. ఎల్కేజీ నుండే కంప్యూటర్ విజ్ఞానం అంటూ ట్రిబుల్ ఐటీ కోర్సులంటూ వింత వింత వాదనలు చేస్తూ తల్లిదండ్రులను పూర్తిగా సందిగ్ధంలో పడవేస్తున్నారు.

తమ స్థాయికి తగ్గట్లు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాలయాల్లో చేర్చుకోవాలని అనుకుంటే వారిని పూర్తిస్థాయిలో రంగురంగు కలలు చెబుతూ విద్య పేరుతో దోపిడీకి సిద్ధమయ్యారు. తిరుపతి , చిత్తూరు జిల్లాలో మారుమూల సైతం ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లో పెరిగిపోతున్నాయి. ప్రధానంగా పాఠశాలకు ఉండవలసిన వసతులు కానీ నియమాలు కానీ ఏ ఒక్క పాఠశాల నిర్వాహకులు పాటించరు. కానీ విద్యార్థుల కోసం వేట మొదలుపెట్టి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడంకే కాకుండా తల్లిదం డ్రుల ఆశలను పూర్తిగా మోసపుచ్చుతున్నారు. విద్యాలయం అనుమతులు అంతంత మాత్రమే. తిరుపతి చిత్తూరు జిల్లాల్లో ప్రైవేటు పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలు వాటి అనుమతులు అంతంత మాత్రంగానే ఉంటాయి విద్యాశాఖ అధికారులు చేతివాటం పుణ్యమా అంటూ అనుమతి పత్రాలు ఇస్తున్నారు. కానీ ఉండవలసిన నియమ నిబంధనలు లేకుండా విద్యాలయాలు నడిపిస్తున్న వారిపై కన్నెత్తి కూడా చూడటం లేదు. పాఠశాల అనుమతి పత్రం ఒక పేరు మీద ఉంటే మరొక పేరు మీద విద్యాలయాలు నడిపిస్తారు. ప్రధాన విద్యాలయాల పేర్లతో స్కూలు నడుపుతూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలతో పాటు ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ మరో భారీ మోసానికి తెర తీస్తున్నారు అంతంత మాత్రమే ఉన్నాయి కానీ ప్రచారాలు మాత్రం భారీగానే చూపిస్తున్నా రు. వీరిపై ఎటువంటి చర్యలు కూడా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు

**ప్రైవేటు ఉపాధ్యాయులకు తప్పని టార్గెట్...** మన విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులకు జీతభత్యాలు అంతంత మాత్రంగానే ఉంటాయి కానీ ఈ మూడు నెలలు వారికి కష్ట కాలమనే చెప్పాలి ఎండల్లో సైతం విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు ప్రదక్షిణలు చేసి విద్యార్థులు ఆకర్షింపచేయాలి టార్గెట్ పూర్తి అయితే తప్ప మార్చి ఏప్రిల్ జీతాలు కూడా ఇవ్వమనే విద్యాసంస్థలు కూడా ఉన్నాయి. దీంతో తప్పనిసరిగా విద్యార్థుల వేట కోసం రోడ్డున పడ్డారు. మైకుల్లోనూ, వాహనాల్లోనూ మా స్కూల్లో టెన్త్ విద్యార్థుల సత్తా చూడండి అంటూ ప్రచారం సాగిస్తున్నారు. విద్య వ్యాపారంగా మారిపోవడమే కాకుండా కొత్త పుంతలు తొక్కుతూ భారీ మోసాలకు తెరతీస్తుంది. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల కోసం కోట్ల రూపాయల వ్యయం వెచ్చించి లక్షల్లో జీతాలు ఇచ్చే ఉపాధ్యా యులను ఏర్పాటు చేసి భారీ భవంతులు నిర్మించడంతోపాటు ఉచిత భోజనం ఏర్పాటు చేసిన ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు అంతంతమాత్రంగానే చేరుతున్నారు. ప్రభుత్వ విద్యాశాఖ లోపమో లేక నిజంగా విద్య బోధన అంతంతమాత్రంగా ఉందో తెలియదు కానీ తల్లిదండ్రులు మాత్రం ప్రైవేటు విద్యాసంస్థల వైపే మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా ప్రైవేటు పాఠశాలలు కార్పొరేట్ సంస్థలు విద్యార్థుల కోసం నిత్యం వేట కొనసాగిస్తుంది, ఏదేమైనా విద్యార్థుల భవిష్యత్తును వ్యాపార ఆదాయ వనరుగా మార్చిన విద్యాసంస్థలపై ప్రత్యేక చర్యలు తీసుకొని ఫీజుల విషయంపై ఖచ్చితమైన నిర్దిష్ట గల ఆదేశాలు ఈ ప్రభుత్వం కల్పించాలని సామాన్య ప్రజానీకం కోరుకుంటున్నారు జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు కూడా ప్రైవేటు పాఠశాల పై నీలి నీడలు వదిలివేసి తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రాధేయ పడుతున్నారు.

# మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం

**గూడూరు, మేజర్‌న్యూస్:** వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు భరోసా కింద 20 వేల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్ తెలిపారు. నియోజకవర్గంలో 2262 మంది మత్స్యకార కుటుంబాలకు 4 కోట్ల 52 లక్షల 40 వేల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు (61) రోజులు సముద్రంలో చేపల వేట నిషేధం ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం అందిస్తున్న 10 వేల రూపాయలు నుండి 20 వేలకు పెంచి అందిస్తున్నారు. నియోజకవర్గంలోని చిల్లకూరు మండలం నందు 821 మంది మత్స్యకార కుటుంబాలకు 20 వేల రూపాయల చొప్పున 1 కోటి 64 లక్షల 20 వేల రూపాయలు, కోట మండలం నందు 251 మంది మత్స్యకార కుటుంబాలకు 50 లక్షల 20 వేల రూపాయులు, వాకాడు మండలంలో 1190 మంది మత్స్యకారం కుటుంబాలకు 2 కోట్ల 38 లక్షల రూపాయలు నేరుగా ఖాతాలకు జమచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదురుకుంటున్న మత్స్యకారులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి 10 వేల 20 వేల రూపాయలు పెంచి మత్స్యకారులకు అందిస్తున్నట్లు తెలిపారు.



జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## అంకాల పరమేశ్వరి ఆలయంలో పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి అమావాస్యకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అర్చకులు జగదీష్ తెలిపారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కార్వేటినగరం పెద్ద దళితులకు చెందిన వేణు తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతని భార్య సుజాతమ్మ మరియు కుమారులు, గురుసాత్విక్, నేతాజీ,డీలర్ ప్రకాష్ దినేష్, బద్రి, హేతన్, వంశీ ,భార్గవ్, సూపర్వైజర్ ప్రకాష్ ,వృద్ధులు,పాల్గొన్నారు.

## పించన్‌లు తీసుకుంటూ మరణించిన వారి కుటుంబాలకు పించన్ మంజూరు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పింఛన్‌దారులు 01.12.2023 నుండి 31.10.2024 ఈ మధ్య కాలంలో భర్త ఫించను తీసుకుంటూ ఉండి చనిపోయి ఉంటే అతని భార్యకు స్పౌజ్ పెన్షను మంజూరుకు వెంటనే సంబంధిత సచివాలయంలో డెత్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు. రేషన్ కార్డు, ఫించను బుక్ మొ. వివరాలతో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు.

## ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ ఆలయంలో ప్రతి మంగళవారం శుక్రవారం అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని దాతలు పూజలు నిర్వహించుకోవచ్చు అన్నారు.



## సదాశివేశ్వర్ స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్య వల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద ఉన్న నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు మంత్రోచ్చారణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్మిక అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయుడు యాదవ్, కృష్ణ స్వామి రాజు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## నకిలీ కుల ధృవీకరణ పత్రాలు ఇస్తున్నారని తహశీల్దార్‌కు వినతి



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో ఉన్న వన్నియా కుల క్షత్రియ కుల ధ్రువీకరణ పత్రాలు మిగతా కులాల వాళ్ళకి నకిలీ కుల ధృవీకరణ పత్రాలు ఇస్తున్నారని సమాచారం రావడంతో మన వన్నియా కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు బాలసుబ్రమణ్యం తేజోవతి రవి మునిరత్నం కార్వేటి నగరం లో ఉన్న కులస్తులు అందరు కలిసి కార్వేటి నగరం మండల తాసిల్దార్ నాగరాజు వినతి పత్రం అందజేశారు. తాసిల్దారు తక్షణమే వీటి పైన తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణ అనుమతులుకు లైసెన్సు పొందుటకు దరఖాస్తులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పురపాలక సంఘము పరిధిలో జీవో ఎంఎస్ నెంబర్ 20 తేదీ 04:02 2025 ని అనుసరించి ప్రజలకు సులభతరంగా స్వీయ ధృవీకరణ అంగీకార పత్రం సమర్పించి, భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయుటకు లైసెన్సు గాను ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు వారు కుప్పం పురపాలక సంఘకార్యాలయమునకు కొత్తగా ఇంజనీర్ గా లైసెన్సు పొందుటకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కమిషనర్ శ్రీనివాసరావు కోరారు.సివిల్ విభాగంలో ఐటీఐ, డిప్లొమా బీటెక్ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొ న్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## నాయీ బ్రాహ్మణుల గుండెల్లో చంద్రబాబును జీవితంతం గుర్తు పెట్టుకొంటారు

**- వేలాది మంది నాయీ బ్రాహ్మణుల జీవితాలలో వెలుగులు నింపిన అధినేత ఋణం తీర్చుకోలేనిది**
**- టీటీడీ బోర్డు మెంబర్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం**



**కుప్పం, మేజర్ న్యూస్:** ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నాయిబ్రాహ్మణుల గుండెల్లో జీవితంతం గుర్తు పెట్టుకొంటారని టీటీడీ బోర్డు మెంబర్,రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయి బ్రాహ్మణుల పక్షపాతి అని, ఎల్లప్పుడూ నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి బాబు సహకరిస్తున్నారని శాంతారామ్ తెలిపారు. శుక్రవారం ఆయన కుప్పం పట్టణంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్షంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ప్రారంభించడం జరిగిందని, ఆనాటి నుండి నేటి వరకు ఆయన ఆశయాలను కాపాడుతూ, క్రమశిక్షణ బద్ధంగా పార్టీని నడుపుతున్న ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కేవలం తెలుగుదేశం పార్టీ హయాములోనే జరిగిందని, ముఖ్యంగా కులవృత్తిని నమ్ముకుని ఎంతోమంది నాయి బ్రాహ్మణ కులస్తులు నిరుపేదలుగానే మిగిలిపోయారన్నారు. అలాంటి వారిని గుర్తించిన బాబు సామాజికంగా నాయి బ్రాహ్మణులకు గుర్తింపునిస్తూ రాష్ట్రంలోని దేవాదాయ శాఖకు సంబంధించిన దేవాలయ కమిటీ సభ్యులుగా నాయి బ్రాహ్మణులను నియమించడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుతం దేవాలయాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణుల వేతనాలను 25వేల రూపాయలకు పెంచుతూ ఉత్తర్వులను జారీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా పలు దేవాలయాలలో పనిచేస్తున్న వృత్తిదారుల జీవితాలలో వెలుగులు నింపాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, బిజెపి ప్రభాకర్, దివాకర్ చాంద్ భాషా స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలమనేరులో న్యాయవాదులు స్కూటర్ ర్యాలీ

**పలమనేరు, మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం గ్రామంలో విహారయాత్రకు వెళ్లిన వారిని పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి చంపడం దారుణమని తెలిపారు. అందుకు నిరసనగా పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో కోర్టు వద్ద నుండి జాతీయ రహదారి మీదుగా పట్టణంలోకి ప్రవేశించి రెక్క మాను, బజార్ వీధి, జౌలి వీధి, ఎద్దుల సంత వీధి, మీదుగా నెహ్రూ విగ్రహం వద్దకు చేరుకుని లాయర్ లందరూ మానహారంగా ఏర్పడి పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదులను కాల్చి చంపాలని తెలిపారు. విహారయాత్రకు వెళ్లిన వారు ఉగ్రవాదులను కాల్చోద్దండి అంటూ ప్రాధేయపడిన వారు వినకుండా హిందువులనే టార్గెట్ చేసి చంపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు, పిపిఎస్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.




## మేడేను జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్మిక సోదరులు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ . వివిధ రంగాల కార్మికులు మే డే కార్మిక దినోత్సవం జయప్రదం చేయాలని కార్మిక సంఘాలను కోరారు. 139 మేడే కార్మిక దినోత్సవం జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి రామినేని హరికృష్ణ కార్మిక సోదరులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాటం చేయాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలుపై పోరాటాలు ఉధృతం చేయాలని కోరారు. ఐఎఫ్టియు కార్యకర్తలతో వివిధ సంఘాలు పెద్ద ఎత్తున ర్యాలీ జండా ఆవిష్కరణలు చేయాలని తెలిపారు. ఐఎఫ్టియు నాయకులు జాకీర్ మాట్లాడుతూ మేడే రోజు వివిధ చోట్ల జండా ఆవిష్కరించినా అనంతరం ర్యాలీ నిర్వహించి సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు సీనియర్ నాయకులు వెంకటరత్నం. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె శోభ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి స్వరాజ్యలక్ష్మి. కోశాధికారి టి కల్పన నాయకులు స్వర్ణ. జహీరాబాద్. శాంత కుమారి. వసంత. తదితరులు పాల్గొన్నారు.







## మే డే కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**పలమనేరు, మేజర్ న్యూస్:** 1886 సంవత్సరంలో అమెరికా చికాగో నగరంలో కార్మికుల 8 గంటల పని విధానం కోసం,కార్మికుల హక్కుల కోసం, కార్మికుల చట్టాల కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఆ ఆనాడు పోరాటాలు చేసి వేలాది మంది కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడానికి మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని 44 లేబర్ కోడ్ లుగా ఉన్నదానిని 4 కోడ్‌లుగా కుదించి కార్మిక వర్గాన్ని దగా చేస్తున్నదని తీవ్రంగా విమర్శించారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం అయ్యేవిధంగా139 వ మే డే కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మిక వర్గం ప్రతిన బోనాలని మే డే కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ పలమనేరు నియోజకవర్గ కన్వీనర్ సి.చెన్నకేశవులు, ఏఐటీయూసీ పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు లు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి బోయ సంఘం యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎం.తిమ్మరాజు

**కుప్పం,మేజర్ న్యూస్:** మహర్షి వాల్మీకి బోయ సంఘం యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కుప్పం మండలం, కృష్ణదాసనపల్లి పంచాయితీ, యానాదిపల్లి గ్రామానికి చెందిన ఎమ్.తిమ్మారాజును నియమిస్తూ మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఎన్.మహేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాసరావులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్.తిమ్మరాజు మాట్లాడుతూ సమాజం పట్ల అంకితభావానికి, నిబద్ధ తకు గుర్తింపు పొందిన మహర్షి వాల్మీకి బోయ సంఘం



ఆంధ్ర ప్రదేశ్‌లో యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వాల్మీకి బోయ సంఘం హక్కులను కాపాడడం, వారి అభివృద్ధికి కృషి చేయడం,మహర్షి వాల్మీకి బోయ సంఘం ఉనికిని బలోపేతం చేయడమే ప్రాథమిక బాధ్యతగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనకు ఇచ్చిన ఈ బాధ్యతను, విధులను అత్యున్నత స్థాయి శ్రద్ధ, చిత్తశుద్ధి అంకితభావంతో నిర్వహిస్తూ వాల్మీకి బోయ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తిమ్మరాజు తెలిపారు.



## ఇంటర్న్ షిప్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** శుక్రవారం స్థానిక పశు వైద్య విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత కార్యక్రమం జరిగింది.గత వారం రోజులుగా పశు వైద్య ఇంటర్న్ షిప్ విద్యార్థులకు 12 గ్రామాలలో ఉచిత ఆరోగ్య శిబిరాల కార్యక్రమం నిర్వహించారు.ఈ ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం పశువైద్యశి కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జెవి.రమణ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జగపతి రామయ్య విచ్చేసి విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బిఎంఎస్ రాష్ట్రకార్యదర్శి శీనప్ప ఆధ్వర్యంలో ఉగ్రదాడికి నిరసన

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగా శుక్రవారం స్విమ్స్ నందు బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి సీనప్ప ఆధ్వర్యంలో 400 మంది తో మృతులకు వారి కుటుంబాలకు ర్యాలీ నిర్వహించి అశ్రునివాళి అర్పించారు. స్విమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వనజాక్షి మాట్లాడుతూ భారతీయులందరూ ఏకమై భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు.వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోవతి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం బైసారన్ లోయలోని ప్రతి రక్తపు చుక్కకి లెక్క చెప్పి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ స్విమ్స్ ప్రెసిడెంట్ హేమారాణి, బిఎంఎస్ స్విమ్స్ వైద్య బృందం, పద్మావతి ఎస్వీ మెడికల్ కాలేజ్ విద్యార్థులు, బిఎంఎస్ టిటిడి సభ్యులు రైల్వే సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సురక్ష బీమా యోజనాన్ని వినియోగించుకోవాలి-ఎంపీడీవో

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకమును ప్రజలు వినియోగించుకోవాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం కోరారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకాలు పట్ల కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పీఎం ఎస్బిఐ కోసం



సంవత్సరానికి 20 రూపాయలు, పీఎం జె జె బి వై కోసం సంవత్సరానికి 43 రూపాయలు ప్రీమియం చెల్లించాలన్నారు. పీఎం ఎస్బిఐ పథకం ద్వారా పూర్తి అంగ వైకల్యం ఏర్పడితే రెండు లక్షల రూపాయలు, పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే లక్ష రూపాయలు, పి ఎం జె జె బి వై బతుకమ్మ ద్వారా సాధారణ మరణం జరిగితే రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఏవో నాగమణి, వెలుగు ఏపి ఎం పరశురామిరెడ్డి, ఏపీవో మీనా కుమారి, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల తో ర్యాలీ..

**తిరుపతి, ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని నిరసిస్తూ శుక్రవారం తిరుపతి ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ర్యాలీ నిర్వహించారు. గాయపడిన పర్యాటకులు త్వరగా కోలుకోవాలని ఆ దైవదైవుడు వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ కన్వీనర్ బొడుగు మునిరాజా యాదవ్, అధ్యక్షులు రూపేష్ తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నగరంలోని పలు వీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ కార్యదర్శి భాష కోశాధికారి మల్లి, హరి, రాము, కమలాకరరావు, సుబ్రహ్మణ్యం, దేవా, ట్రావెల్స్ యజమానులు, వర్కర్లు పాల్గొన్నారు.

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు అమాయకులైన 28మంది పర్యాటకులను చంపడం దుర్మార్గమని ఇది ఎవరిపైనో జరిగిన దాడిలా కాకుండా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జరిగిన దాడిగా భావించి ఖండించాలని సూళ్లూరుపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు.తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఈ ఘటనతో తీవ్ర మనోవేదనకు గురయ్యారని, కేంద్ర ప్రభుత్వం ఈ సంఘటనపై గట్టి చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నామని పేర్కొన్నారు.ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ (శుక్రవారం) జనసేన ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలోని గాంధీ పార్క్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నాయుడుపేట సూళ్లూరుపేట, లో చేపట్టామని చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు తామంతా అండగా ఉంటామని పవన్ కళ్యాణ్ చెప్పారని అన్నారు. జనసేన నియోజకవర్గంలో ప్రతి మండలాల్లో చైతన్యం తెచ్చేలా కార్యక్రమాలు చేపట్టిందని ఆయన పేర్కొన్నారుముందు మన దేశం, మన ఆ

## అసువులు బాసిన పర్యాటకులకు ఎస్వీయూలో నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్ :** ఇటీవల కాశ్మీర్ లోని పెహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయకులు మరణించడం పట్ల యస్వీయూలోని పరిపాలనా భవనం ముందు విశ్వవిద్యాలయం అధికారులు,ఉద్యోగులు,విద్యార్థులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మలకు నివాళిగా, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఉద్యోగులు శుక్రవారం ఉదయం పరిపాలన భవనం ముందు సమావేశమయ్యారు.మరణించిన వారికి నివాళులు అర్పించడానికి ఒక క్షణం మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య సిహెచ్.అప్పారావు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమైన సంఘటన అని, ఇలాంటి సంఘటనలు మనసును బాధిస్తున్నాయని,ఈ దుఃఖ సమయంలో దేశానికి తమ అచంచల మద్దతును తెలియజేస్తున్నామని ,బాధితులకు వారి కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తున్నామని అన్నారు.ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఇలాంటి దుర్మార్గపు



దాడులను దేశం మొత్తం ఏక తాటిపైకి వచ్చి ఖండిస్తుందని,మనం సమైక్యంగా వున్నామని ,అన్ని గొంతుకలు కలసి ఇలాంటి దాడులను తిప్పికొట్టాలని కోరారు.మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు.

## పెహల్గాం ఉగ్రదాడి మృతులకు మానవ హారం

**– శ్రీకాళహస్తి జనసేన ఇంఛార్జి కోట వినుత చంద్రబాబు**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది.




ఇందులో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణం బేరి వారి మండపం వద్ద నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో కలిసి మానవ హారం నిర్వహించి సంతాపం తెలిపారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ అత్యంత పాశవికంగా ఉగ్ర వాదులు దాడిని తీవ్రంగా జనసేన పార్టీ తరపున ఖండించారు. పాకిస్థాన్ ఖబడ్దార్ అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ పూర్తిగా సహకరిస్తారని, ఇలాంటి చర్యలు జరిగిన రోజు బ్లాక్ డే అని తెలిపారు. మృతుల పట్ల పవన్ కళ్యాణ్ చాలా బాధతో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని తెలిపారు. మృతుల ఆత్మకి శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేట చంద్ర శేఖర్, తోట గణేష్, చిన్నతోటి నాగరాజు, భాగ్య లక్ష్మి, కొట్టిడి మదు శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, నితీష్, రాజ్య లక్ష్మి, జ్యోతీ రామ్, రమేష్ రెడ్డి, రిటైర్డ్ ఎమ్మార్వో చంద్ర శేఖర్ రావు ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలుంటే..తక్షణం కాల్ చేయండి

### -వినియోగదారులకు డిఇఇ ఆంజనేయులు సూచన

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్ :** తిరుపతి ఆపరేషన్ డివిజన్ పరిధిలోని సబ్ డివిజన్-1 నందు ఉన్నటువంటి నాలుగు విద్యుత్ సెక్షన్ ఆఫీసుల పరిధిలోగల ముఖ్యమైన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు వినియోగదారులు ఆయా పరిధిలోని ఏఈ లకు వెంటనే కాల్ చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో గోవిందరాజు స్వామి గుడి పరిధిలోని గాంధీ రోడ్డు,కరణాల వీధి,చిన్న బజారు వీధి,పట్నూలు వీధి,పరసాల వీధి, చింతకాయల వీధి,బేరి వీధి, రామచంద్ర పుష్కరిణి పరిధిలోని ప్రజలు 9492806890 (ఏఈ మునిరాం) నెంబర్కు కాల్ చేయాలని తెలిపారు.అలాగే అలిపిరి సెక్షన్ పరిధిలోని కపిలతీర్థం,ఖాదీ కాలనీ రామచంద్ర నగర్ వరదరాజ నగర్ భవాని నగర్,చెన్నారెడ్డి కాలనీ గిరిపురం ఎన్జీవో కాలనీ సప్తగిరి నగర్ కేటీ రోడ్డు హౌసింగ్ బోర్డ్ కాలనీ సింగాలగుంట మంచాల వీధి అన్నారావు సర్కిల్ ఇర్ల నగర్, ప్రశాంతినగర్ స్విమ్స్ క్వార్టర్స్, ఇస్కాన్ రోడ్డు అనంత వీధి కనక భూషణ్ లేఔట్ ఏరియాలో నివసిస్తున్న విద్యుత్ వినియోగదారులు 9490615001 (ఏ ఈ ఉమాపతి) నెంబర్ను సంప్రదించాలని



కోరారు. అదేవిధంగా బాలాజీ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలోని ఎల్ఐసి కాలనీ బాలాజీ కాలనీ,నేతాజీ నగర్ జ్యోతి థియేటర్ బస్ స్టాప్,ఇందిరానగర్ ఎస్వి యూనివర్సిటీ ఏజీ కాలేజీ ఎస్వి వెటర్నరీ కాలేజీ,సంస్కృత విద్యాపీఠం, పద్మావతి గెస్ట్ హౌస్,బొమ్మగుంట, శాలివాహన నగర్,కె.వి లేఅవుట్, నెహ్రూ నగర్,ఎన్ సి బి కాలనీ,హమీద్ నగర్,ప్రకాశం రోడ్డు,కుమ్మరితోపు, సరోజినీ దేవి లేఅవుట్,రిజర్వాయర్ కాలనీ,గిరిపురం ఏరియాలో నివసిస్తున్న వినియోగదారులు 9490615002 (ఏ ఈ రామాంజనేయులు) నెంబర్ను సంప్రదించాలన్నారు.అలాగే రాజీవ్ నగర్ సెక్షన్ పరిధిలోని వైకుంటపురం ఆర్చి,ముత్యాల రెడ్డి పల్లి,శేషాద్రి నగర్,న్యూ బాలాజీ కాలనీ,ఎస్వి నగర్, మారుతీ నగర్,పద్మావతి నగర్, పద్మావతి మహిళా యూనివర్సిటీ, మునిరెడ్డి నగర్,వాసవి నగర్,శ్రీకృష్ణ నగర్ ప్రాంతాల వినియోగదారులు 9490615003 (ఏఈ వై. బాల గున్నయ్య) నెంబర్కు ఫిర్యాదు చేయవచ్చని ఆయన వివరించారు.

## ఉగ్రవాదులు అమాయకులను చంపడం దుర్మార్గం

తర్వాతే మనమని తెలిపారు. ఎంత బాధ ఉన్నా ఇలాంటి ఘటనల సమయంలో మనమంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కావలిలో జనసేన నేత మధుసూదనరావు భౌతికకాయాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారని అన్నారు. జరిగిన దుర్ఘటన అతని భార్య చెబుతుంటే తమ




కంట కన్నీరు ఆగలేదని చెప్పారు. అంత ఘోరంగా, అన్యాయంగా పర్యాటకులను చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమయంలో భారతీయ పౌరులంతా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అండగా ఉండాలని సూచించారు. జనసేన పక్షాన కొవ్వొత్తుల ర్యాలీ, నిన్న మౌన దీక్ష లయ, ఇవాళ మానవహారం నిర్వహించామని నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ వెల్లడించారు.మన జెండా చూసి ఎంత గర్వ పడతామో.. అదే విధంగా మనం కలిసి ఉండాలని తెలిపారు. బాధిత కుటుంబాలకు మనం అండగా ఉన్నామనే భరోసా ఇవ్వాలని చెప్పారు. ఉగ్రవాదుల దుశ్చర్యలకు తప్పకుండా కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పి తీరుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు , పద్మజ ,శోభన్ బాబు , తులసి , కేశవరెడ్డి, బాలు శెట్టి, గిండి సతీష్, బల్లకాయల కిరణ్, గోపి , మధు ,కోటి, కళ్యాణ,కుంపటి శీను, రెడ్డిశీను ,మున్నా, జ్యోతిష్య, జన సైనికులు, తదితరులు పాల్గొన్నారు.


## దోమలను నివారించి మలేరియాను అంతం చేద్దాం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** దోమలను నివారించి మలేరియా వ్యాధిని అంతం చేద్దామని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి మలేరియా అంతం మనతోనే అనే నినాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా జ్వరం దోమల ద్వారా వ్యాపించే అంటు వ్యాధి అని అన్నారు. నిల్వ ఉన్న మురికినీటి ద్వారా దోమలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. మలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు. రోగి రక్త పూతలు తీసి పరీక్షించడం ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తారని అన్నారు. నిర్ధారణ అనంతరం చికిత్స అందిస్తామన్నారు. రాత్రి పూట జ్వరం రావటం, చమటలు పట్టటం, వదిలి వదిలి వచ్చే జ్వరం, తీవ్రమైన వొళ్ళు నొప్పులు, వాంతులు, ఒక్కోసారి విరేచనాలు వస్తే మలేరియా లక్షణాలు ఉన్నట్లని అన్నారు. మలేరియా వ్యాధిని నివారించాలంటే ఇంటి చుట్టూ పక్కల చెత్త లేకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. మురుగు నీరు నిల్వకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం ఇంటిలోని పాత్రలలో , తొట్టిలో, బిందె లలో నిల్వ వున్న నీటిని తొలగించి, ఆ నీటి పాత్రలను శుభ్రపరచి ఎండబెట్టి, తిరిగి నీళ్ళు నింపుకోవాలన్నారు. నీటి పాత్రలపై మూతలు పెట్టాలని తెలిపారు. దోమ తెరలు వాడుకోవాలి. సాయంత్రానికి కిటికీలు, తలుపులు మూసి ఉంచాలని కోరారు. రాత్రి పూట శరీరం పూర్తిగా కప్పుకొని నిద్రించాలన్నారు. దోమల నివారణకు వేపాకు పొగ వేసుకోవాలన్నారు. నీళ్ళు నిల్వ వున్న చోట వేస్ట్ అయిల్ వేయటం, అబేట్ మందును పిచికారీ చేయాలని తెలిపారు. నిల్వ వున్న నీటిలో దోమలు వృద్ధి ఎక్కువుగా వున్న గ్రామాలలో మలాథిన్ పౌడర్ ను పిచికారి చేయాలని కోరారు. ఇలా చేయడం వలన మలేరియా ను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీహెచ్ఓ కాంతమ్మ, సూపర్వైజర్ పంకజ, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లాస్థాయి సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల మేరకు గుర్తింపు పొందిన



రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు సలహాలు చాలా విలువైనవని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా స్థాయి రాజకీయ పార్టీల సమావేశము జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా తయారీ, తదితర అంశాలపై డిఆర్ఓ నరసింహులు సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ ప్రతి నెల జిల్లా స్థాయిలో జాతీయ రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత నెలలో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం అంశాలపై సమీక్షించడం జరిగింది. పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారీ విషయంలో రాజకీయ పార్టీలు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ప్రసాద్, డిటి ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భద్రత కట్టు దిట్టం

### సెక్యూరిటీకి పలు సూచనలు - సీఐ డి.గోపి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు శ్రీకాళహస్తి పట్టణం పోలీసులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది, ఎస్పీఎఫ్. బీడీ టీం సిబ్బందికి శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భద్రత విషయంలో పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం ఒకటవ పట్టణ సీఐ డి గోపి ఆధారంలో సెక్యూరిటీ సిబ్బందికి పలు సూచనలు. సలహాలు ఇవ్వడం జరిగింది.



# ఘనంగా వీడ్కోలు సభ

**నగరి మేజర్‌న్యూస్:** నగరి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి.విష్ణు వర్మ తిరుపతి జిల్లా వెంకటగిరి కోర్టుకి బదిలీ కావడంతో, స్థానిక నగరి న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీకోలు సభ నిర్వహించడం జరిగినది. సభకి సీనియర్ న్యాయవాదులు, జూని న్యాయవాదులు, నగరి, నింద్ర, విజయపురం పోలీసు శాఖా సిబ్బంది, మూడు మండలాలకు సంబంధించిన ఎక్సైజ్ పోలీసులు,పాత్రికేయులు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయమూర్తి వారు చిన్న వయసులో ఉన్నా కూడా ఓపిక, సహనానికి ప్రతీకగా నిలిచారని చాలా సంచలనాత్మక తీర్పులను ఇచ్చారని, అందులో ఓ ప్రతిష్టాత్మక తీర్పు విశ్రాంత పోలీసు అధికారి నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదం ఏర్పరిచిన 304ఏ కేసు ఆ సంబంధిత పోలీసు అధికారికి దాదాపు 6 నెలల పాటు నగరి ఏరియా ఆసుపత్రి నందు సేవలందించాలని తీర్పునివ్వడం చాలా గొప్ప తీర్పు అని కొనియాడారు. న్యాయమూర్తి విష్ణు వర్మ మాట్లాడుతూ అతి చిన్న వయసులో న్యాయమూర్తి అతి పిన్న వయసులో న్యాయమూర్తి పదవి అలంకరించడం,అది కూడా మొదటి అవకాశం నగరి కోర్టుకి రావడం చాలా సంతోషదాయకమని. నగరి కోర్టుకు సంబంధించిన న్యాయవాదుల బార్ అసోసియేషన్ వారు సహకారంతో తాను తన కర్తవ్యాన్ని చక్కగా నిర్వర్తించుటకు దోహద పడిందని. ఎవరికైనా కూడా ఏ పదవి చేపట్టిన మొదటిగా బాధ్యతలు వహించే ప్రాంతం, అక్కడ పనిచేసే వారు జ్ఞాపకాలు ఎప్పటికీ చిరస్మరణీయమని, బాధ్యత నిర్వహించే సందర్భాలలో ఎవరి మనోభావాలను కించపరిచే విధంగా తాను మాట్లాడి ఉంటే సభాముఖంగా క్షమాపణ తెలుపుతున్నట్లు న్యాయమూర్తి విష్ణు వర్మ భావోద్వేగానికి గురి అయ్యారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు.కే.వేలాయుధం,ప్రధాన. జాన్ జోష్, కోశాధికారి అరుణ్‌లు అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులు. ఎం.నాగరాజు, సహాయ కార్యదర్శి. తిరుమలతో పాటు న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి హామీ వేతనదారులు బీమా చేయించుకోండి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉపాధి హామీ వేతనదారులు అందరూ వారి వారి బ్యాంకు అకౌంట్స్ ద్వారా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా సంవత్సరానికి 20 రూపాయలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా సంవత్సరానికి 436 రూపాయలు ప్రీమియం చెల్లించి జీవిత బీమా పొందాలని ఎంపీడీవో బాలాజీ తెలి పారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బ్యాంకు మేనేజర్లు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ వీవో లీడర్లతో జరిగిన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో రిజిస్టర్ అయిన ప్రతి వేతన దారుడిని కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన నమోదు చేయవలెనని ఎంపీడీవో కోరారు.క్షేత్ర సహాయకులు యుద్ద ప్రతిపాదికన వేతనదారులకు అవగాహన కల్పించి ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన క్రింద వేతన దారుడు సంవత్సరానికి 20 రూపాయల చెల్లిస్తే సంవత్సరానికి రెండు లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తాది అలాగే ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద సంవత్సరానికి రూ.436ల చెల్లిస్తే సంవత్సరానికి రెండు లక్షల వరకు జీవిత బీమా వర్తిస్తుందన్నారు. ప్రతి వేతనదారుడు బీమా సౌకర్యం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజరు భవాని, యూనియన్ బ్యాంక్ మేనేజర్ షరీఫ్, మండలప్రజాపరిషత్ పాలన అధికారి భాస్కర్, ఏపీఓ మురుగేషన్, ఏపీఎం మీరాబాయి, వెలుగు సీసీలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలకు టైలరింగ్‌పై ఉచిత శిక్షణ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు శాంతిపురం మండలంలో ఆసక్తి కలిగిన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో ఎ.పి.ఆర్ కుమార్ తెలిపారు. చౌడపల్లి గ్రామంలోని హార్టికల్చర్ కార్యాలయంలో త్వరలో ప్రారంభించనున్న శిక్షణ కేంద్రంలోని వసతులను ఎంపీడీవో పరిశీలించారు. మండలంలో రాళ్ళబూదుగూరు, తుమ్మిశి మరియు చౌడపల్లి గ్రామాలలో శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. దీనికి గాను 380 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇవ్వడానికి సుశిక్షితులైన ట్రైనర్లను ఎంపిక చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. దీని ద్వారా మహిళలు వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని వారి ఆర్థిక స్వావలంబనకు దోహద పడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం అర్హులందరికి ఉచిత కుట్టు మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలనికోరారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

### జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** చట్టం అమలులో భాగంగా జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీజిల్లా సలహా సంఘం యొక్క సంయుక్త సమావేశం శుక్రవారం జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధ్వర్యంలో కలెక్టరేట్ లో నిర్వహించబడింది.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జననానికి ముందు లింగ నిర్ధారణ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, లింగ నిర్ధారణ జరుగుతున్నట్లు అనుమానిస్తున్న స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లపై డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి, కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.ఇటీవలి తనిఖీల్లో గమనించిన లోపాలు, నమోదు లేని కేంద్రాలపై చర్యలు, ఫారమ్- భర్తీ లోపాలు, ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల పర్యవేక్షణ వంటి అంశాలపై చర్చ జరిగింది.ఈ సమావేశంలో సభ్య కార్యదర్శి డాక్టర్ బాల కృష్ణ నాయక్ జిల్లా నోడల్ ఆఫీసర్ శాంత కుమారి , దిశ డీఎస్పి, కిరణ్ కుమార్ డిప్యూటీ డెమో, బాబు నెహ్రూరెడ్డి, ఎన్జీఓ ప్రతినిధి కె.వి.రమణ , గుర్రప్ప , ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

